Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్
13-11-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 3

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కు

'ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ అడ్డా' కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు



రాష్ట్రంలో పరస్పర అవగాహనతో ముందుకెళ్తున్నాయి

కొన్నిసార్లు ప్రత్యక్షంగా, మరికొన్ని సందర్భాల్లో పరోక్షంగా సహకరించుకుంటున్నాయి

ఓ అవినీతి కేసులో కేటీఆర్ విచారణకు అనుమతి కోరితే గవర్నర్ కార్యాలయం పెండింగ్‌లో పెట్టింది

మరోవైపు కేంద్ర మంత్రులను కేటీఆర్ కలిశారు.. విచారణ భయంతోనే ఢిల్లీ వచ్చారు

మహారాష్ట్రలో కేసీఆర్ అభ్యర్థులను నిలపలేదేం?

దక్షిణాది రాష్ట్రాలపై మోదీ ప్రభుత్వం శీతకన్ను వేస్తోంది

దక్షిణాది రాష్ట్రాల ఆదాయంతో కేంద్రం నడుస్తున్నా..ఆ రాష్ట్రాలను పట్టించుకోవడం లేదు

'నియోజకవర్గాల పునర్విభజన'పై కేంద్రం కమిషన్ ఏర్పాటు చేయాలన్న సీఎం

ప్రాణాలు, పదవులు త్యాగం చేసిన గాంధీ కుటుంబానికి డబ్బు అవసరం ఏముందని వ్యాఖ్య

న్యూఢిల్లీ: రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్‌లు పరస్పర అవగాహనతో ముందుకెళ్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కొన్ని సందర్భాల్లో ప్రత్యక్షంగా, మరికొన్ని సందర్భాల్లో పరోక్షంగా రెండు పార్టీలూ సహకరించుకుంటున్నాయని చెప్పారు. 'అవినీతికి సంబంధించిన ఓ కేసులో కేటీఆర్‌ను 17 (ఎ) కింద విచారించేందుకు రాష్ట్ర అవినీతి నిరోధక విభాగం.. గవర్నర్ అనుమతి కోరింది. కానీ గత 15 రోజులుగా గవర్నర్ కార్యాలయం దీన్ని పెండింగ్‌లో పెట్టింది. ఇదే సమయంలో కేటీఆర్ ఢిల్లీ వచ్చి కేంద్ర మంత్రులను కలిశారు. దీన్నెలా చూడాలి? ఏసీబీ విచారణ భయంతోనే ఆయన ఢిల్లీ వచ్చారు. కేంద్రం కూడా గవర్నర్‌ను పిలిపించిందని అంటున్నారు. అదెంతవరకు నిజమో తెలియదు. మరోపక్క మహారాష్ట్రలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసి, అభ్యర్థులను బరిలో నిలుపుతామన్న కేసీఆర్ ఎందుకు నిలపలేదు? మహారాష్ట్ర వైపు ఎందుకు కన్నెత్తి చూడటం లేదు? మోదీకి వ్యతిరేకంగా

మిగతా 2లో



## నేడు జార్ఖండ్ తొలిదశ పోలింగ్

పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలకు నేడే ఓటింగ్

వయనాడ్‌లో అదృష్టం పరీక్షించుకుంటున్న ప్రియాంక

న్యూఢిల్లీ , (క్రైమ్ మిర్రర్): రెండు రాష్ట్రాలతో పాటు, పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది.

2లో

## అమృత్ టెండర్ల అవినీతిపై ఆధారాలున్నాయ్

అర్హత లేకున్నా కంపెనీలకు కట్టబెడుతున్నారు



కేంద్ర ప్రభుత్వ స్కీంలో అవినీతి జరుగుతుందో ప్రధాని ఏం చేస్తున్నట్లు

త్వరలోనే పొంగులేటి, రేవంత్ రెడ్డి పదవులు పోతాయ్

రూ.8,888 కోట్ల పనులపై కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలి

రేవంత్‌రెడ్డిపై కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేశా

న్యూఢిల్లీ , (క్రైమ్ మిర్రర్): తెలంగాణ సీఎం రేవంత్ తనకు ఇష్టం వచ్చిన కంపెనీలకు అర్హత లేకున్నా టెండర్లు కట్టబెడుతన్నారని,

- మిగతా2వ పేజీలో



## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

సెన్సెక్స్ 800 పాయింట్ల మేర నష్టం

24వేల దిగువకు నిఫ్టీ చేరిక

డాలర్ మారకంతో పడిపోయిన రూపాయి

ముంబయి, (క్రైమ్ మిర్రర్): దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి భారీ నష్టాల్లో ముగిశాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడితో సూచీలు భారీగా పతనమయ్యాయి. సెన్సెక్స్ 800 పాయింట్ల మేర నష్టపోగా..

- మిగతా2వ పేజీలో


## బిఆర్ఎస్ కుట్రలను సహించేది లేదు

కలెక్టర్‌పై భౌతిక దాడి దుర్మార్గపు చర్య

అభివృద్ధిని అడ్డుకోవడమే బిఆర్ఎస్ లక్ష్యం

అధికారం పోవడంతో ఉన్మాద చర్యలకు ప్రేరేపణ

మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరిక



హైదరాబాద్,నవంబర్12(ఆర్ఎన్ఎ): లగచర్ల ఘటన వెనక ఎవరున్నా వదిలి పెట్టే ప్రసక్తే లేదని ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు. దీనివెనక బిఆర్ఎస్ నేతల హస్తం ఉందని తెలుస్తోందని, ఎవరున్నా.. ఎంతటి వారున్నా వదిలేది లేదని మంత్రి స్పష్ట చేశారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

మిగతా 2,7లో

## కులగణనలో 75 ప్రశ్నలు అవసరమా



ఇంత సంక్లిష్టంగా ప్రశ్నలు దేనికి

యాప్ రూపొందిస్తే..సులువయ్యేది కదా

సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

హైదరాబాద్,నవంబర్12(ఆర్ఎన్ఎ): తెలంగాణలో కులగణన వివాదం కాకుండా సులభతరం చేయాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ స్పందించారు. కానీ దీనికి 75 ప్రశ్నలు అవసరమా? అని ప్రశ్నించారు. యాప్ రూపొందిస్తే ఎవరి ఫామ్ వాళ్లే పూర్తి చేస్తారన్నారు. వ్యక్తిగత ఆస్తులు, అప్పులు, బ్యాంకు లావాదేవీలు ప్రభుత్వానికి

## సైతాన్ సైన్యానికి నేత జగన్

నాపై తప్పుడు ప్రచారం చేయించింది ఆయనే

విషనాగులతో పాటు అనకొండనూ పట్టాలి

అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేకపోతే రాజీనామా చేయాలి

11 సీట్లే ఎందుకొచ్చాయో ఆత్మవిమర్శ చేసుకోవాలి

వైసీపీ ఎమ్మెల్యేలకు షర్మిల బహిరంగ లేఖ



మిగతా 2లో



## అభివృద్ధికి బ్రేకులు వేయడంలో పీహెచ్‌డీ

ప్రతిపక్షాలపై ప్రధాని నరేంద్ర మోదీ ఆగ్రహం

కాంగ్రెస్ రిజర్వేషన్ల వ్యతిరేక పార్టీ అని ధ్వజం

మహారాష్ట్రలో మోదీ ఎన్నికల ప్రచారం



## ఎపికి పెట్టుబడుల వెల్లువ

రిలయన్స్ 65 వేల కోట్ల పెట్టుబడులు

500 ఆధునిక బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటు

సిఎం చంద్రబాబు సమక్షంలో ఒప్పందం

రిలయన్స్‌తో రెండున్నర లక్షల మందికి ఉపాధి

అన్ని రకాలుగా సహకారం అందిస్తామన్న సిఎం చంద్రబాబు

అమరావతి (క్రైమ్ మిర్రర్): ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. వరుసగా భారీ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి. మొన్నటికి మొన్న టాటా గ్రూప్ ఐటి సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది.

మిగతా 9లో

# బీఆర్ఎస్ కుట్రలను సహించేది లేదు

సీఎల్పీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారం పోయిందనే ఆక్రోషంతో బీఆర్ఎస్ కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా అడ్డుకోవడం బీఆర్ఎస్ కు అలవాటుగా మారిందని విమర్శించారు. అభివృద్ధి అవరోధకులుగా బీఆర్ఎస్ నేతలు తయారయ్యారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏ రోజు ఈ విధంగా వ్యవహరించలేదని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రగతికి పరిశ్రమలు ఎంతో ముఖ్యమని.. ఇందులో భాగంగానే ప్రభుత్వం పరిశ్రమలను ఏర్పాటు చేస్తుంటే బీఆర్ఎస్ అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకం ప్రకారమే కొందరు రైతులను రెచ్చగొట్టి కలెక్టర్‌పై భౌతిక దాడికి పాల్పడేలా చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ విధానాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఉపేక్షించమని తేల్చి చెప్పారు. కలెక్టర్‌పై దాడి ఘటనపై కచ్చితంగా సమగ్ర విచారణ చేస్తామని చెప్పారు. కలెక్టర్‌పై దాడి ఘటనలో కుట్రదారులెవరు.. తప్పుదోవ పట్టించి కలెక్టర్‌ను గ్రామంలోకి తీసుకెళ్లింది ఎవరనే దానిపై సమగ్ర విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధిని అడ్డుకోవాలని ఎవరూ ప్రయత్నించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు, ప్రజలకు ఏమైనా అభ్యంతరం ఉంటే ప్రజాస్వామ్య పద్దతిలో చెప్పొచ్చని.. ఇలా అధికారులపై భౌతికి దాడులకు పాల్పడటం సరికాదని హితవు పలికారు. సమస్యలపై ప్రజాస్వామిక పద్ధతిలో ముందుకెళ్తున్నామన్నారు. రైతులను సభాస్థలికి రాకుండా కొందరు అడ్డగించారని.. దీంతో రైతుల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుందామని కలెక్టర్ వెళ్లాడని.. ఈ క్రమంలోనే పథకం ప్రకారం అధికారులపై దాడి చేశారని చెప్పారు. అప్రజాస్వామికంగా దాడులు చేస్తే సహించమని గట్టిగా వార్నింగ్ ఇచ్చారు.

# అమృత్ టెండర్ల అవినీతిపై ఆధారాలున్నాయ్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, కుంభకోణాల్లో కూరుకుపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రానికి కేటాయించిన రూ.8,888 కోట్ల పనులపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అమృత్ టెండర్ల అవినీతిపై అన్ని ఆధారాలున్నాయని చెప్పారు. సీఎంగా ఉండి రేవంత్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రిని కోరామన్నారు. ఢిల్లీలో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. అర్హత లేకపోయినా శోధా కంపెనీకి టెండర్లు కట్టబెట్టారని చెప్పారు. రూ.1,137 కోట్లకు సంబంధించిన పనులు ఆ కంపెనీకి ఇచ్చారన్నారు. 2021-22లో శోధా కన్‌స్ట్రక్షన్ నికర ఆదాయం రూ.2.2 కోట్లు మాత్రమేనని, అలాంటి కంపెనీకి రూ.800 కోట్ల టెండర్లు ఎలా చేస్తుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టెండర్లు రద్దు చేయాలని కేంద్రమంత్రిని కోరామన్నారు. అమృత్ పథకం టెండర్లకు సంబంధించి వెబ్‌సైట్‌లో వివరాలు లేవని, కేంద్రం స్కీమ్‌లో అవినీతి జరిగితే ప్రధాని మోదీ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆర్‌ఆర్ ట్యాక్ వసూలు చేస్తున్నారని ప్రధాని మోదీ స్వయంగా ఆరోపించారు. మరి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. రేవంత్ తన బావమరిదికి అమృతం పంచి.. కొడంగల్ ఫార్మాతో ప్రజలకు విషం ఇస్తున్నారని చెప్పారు. కుటుంబ సభ్యులకు కాంట్రాక్టులు అప్పగిస్తే అధికార దుర్వినియోగం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణలో ఆర్‌ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని వెల్లడించారు. ఆర్‌ఆర్ అంటే రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ట్యాక్స్ అని చెప్పారు. రాహుల్, కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంలా మారిందన్నారు. రాష్ట్రంలో తప్పులు జరుగుతున్నాయని ఆధారాలతో వివరాలు ఇస్తున్నామని తెలిపారు. అల్లుడి కోసం కొడంగల్‌ను బలిపెట్టే పరిస్థితి తలెత్తిందని చెప్పారు. అందుకే కొడంగల్‌లో తిరుగుబాటు మొదలైందన్నారు. రుణమాఫీ, రైతుబంధుకు డబ్బులు లేవంటున్నారు. మహారాష్ట్రలో సిగ్గులేకుండా రూ.300 కోట్ల తెలంగాణ సొమ్ముతో ప్రకటనలు ఇచ్చారని విమర్శించారు. పొగులేటి కంపెనీకి రూ.4,300 కోట్ల పనులు అప్పగించారని చెప్పారు. రేవంత్ సర్కార్‌పై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సోనియా, చౌహాన్ సహా చాలా మంది పదవులు కోల్పోయారు. రేవంత్ రెడ్డి, పొంగులేటి పదవులు కూడా పోతాయన్నారు. మేం ఢిల్లీకి వస్తే మీకెందుకు భయం అని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి అన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా తాము ఢిల్లీకి వస్తామని, దేశ ప్రజల దృష్టికి ప్రభుత్వ మోసాలను తీసుకొస్తామన్నారు. మీ ఆరోపణలపై మీకు నమ్మకం ఉంటే విచారణ జరిపించాలని తెలిపారు. తెలంగాణలో జరుగుతున్న అవినీతిపై ఎప్పటికప్పుడు ఢిల్లీకి వచ్చి ఎండగడతానన్నారు. తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాలకు డబ్బు వెళ్తున్నదని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో ఈసీ సెక్యూరిటీ పెంచాలన్నారు. రాష్ట్రంలో వసూళ్లు, బెదిరింపులు పెరిగాయని చెప్పారు.

# బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కు



ఒక్క ప్రకటన ఎందుకు చేయలేదు? తెలంగాణకు మద్దతుగా నిలిచిన శరద్ పవార్ పార్టీకి మద్దతుగా అయినా ఒక్కపని ఎందుకు చేయలేదు?..'సీఎం నిలదీశారు. మంగళవారం సాయంత్రం ఢిల్లీలో నిర్వహించిన 'ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ అడ్డా'కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

'దక్షిణాది రాష్ట్రాలపై ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం శీతకన్ను వేస్తోంది. దక్షిణాది రాష్ట్రాల ఆదాయంతో కేంద్రం నడుస్తున్నా.. ఆ రాష్ట్రాలను మాత్రం చిన్నచూపు చూస్తోంది. కేంద్రం నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు వస్తున్న నిధుల్లో కోత స్పష్టంగా కనిపిస్తోంది. ఇటువంటి సంకుచిత దృష్టి దేశానికి మంచిది కాదు. తెలంగాణ నుంచి ఒక రూపాయి దేశానికి చెల్లిస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి 40 పైసలు మాత్రమే వెనక్కి వస్తున్నాయి. అదే సమయంలో బిహార్ రూపాయి ఇస్తే రూ.7.06, ఉత్తర్‌ప్రదేశ్ రూపాయి ఇస్తే రూ.2.73 పొందుతున్నాయి.

మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడులకు మోదీ మద్దతు ఇస్తే ప్రతి రాష్ట్రం ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను తయారు చేయగలదు. కుటుంబ నియంత్రణ చేయాలని ఒత్తిడి పెట్టిన కేంద్ర ప్రభుత్వం.. ఇప్పుడు జనాభా ఆధారంగా నిధుల పంపకాలు ఎలా చేస్తుంది? మరోవైపు ప్రస్తుత జనాభా ఆధారంగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుంది. అందువల్ల 1971 జనగణన ఆధారంగానే లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేయాలి. నియోజకవర్గాల పునర్విభజనకు అవసరమైన టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ (సూచన నిబంధనలు) కోసం కేంద్రం ఒక కమిషన్ ఏర్పాటు చేయాలి..'అని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

**మోదీ గుజరాత్‌కు ప్రధానిలా వ్యవహరిస్తున్నారు**

'మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు నరేంద్ర మోదీ గుజరాత్ సీఎంగా ఉండి గుజరాత్ మోడల్‌కు చేసిన ప్రచారానికి కేంద్రం ఎలాంటి ఆటంకం కలిగించలేదు. కానీ ఇప్పుడు ప్రధానమంత్రిగా ఉన్న నరేంద్ర మోదీ ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలను విస్మరిస్తున్నారు. ఆ రాష్ట్రాలను ఖతం చేసేందుకు ఆయన స్థాయిలో ప్రయత్నిస్తున్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరైనా పెట్టుబడిదారు ప్రయత్నిస్తే గుజరాత్ వెళ్లమని ప్రధానమంత్రి కార్యాలయం చెబుతోంది. ఆయన దేశ ప్రధానమంత్రిగా కాకుండా గుజరాత్‌కు ప్రధానమంత్రిలా వ్యవహరిస్తున్నారు..'అని సీఎం ధ్వజమెత్తారు.

**ఇందిరమ్మ మనవడు ఉండేందుకు ఒక్క గది లేదు**

'తెలంగాణను కాంగ్రెస్ అధిష్టానం ఏటీఎంగా మార్చుకుందని మోదీ ఆరోపిస్తున్నారు. పదేపదే గాంధీ కుటుంబానికి వ్యతిరేకంగా అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. ఆ రాష్ట్రం ఏటీఎం..ఈ రాష్ట్రం ఏటీఎం అని ప్రధానమంత్రి హోదాలో ఆరోపణలు చేస్తున్నారు. ఇది సరైంది కాదు. ఎవరో కార్యకర్త, చిన్నాచితకా నేతలు వ్యాఖ్యలు చేస్తే వదిలేయవచ్చు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో జవహర్‌లాల్ నెహ్రూ, మోతీలాల్ నెహ్రూ పదేళ్లకు పైగా జైలు జీవితం గడిపారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీలకు ప్రధానమంత్రి పదవి స్వీకరించే అవకాశం వచ్చినా వదులుకున్నారు. ప్రాణాలను, పదవులను, ఇళ్లను త్యాగాలు చేసినవాళ్లకి డబ్బులెందుకు? మారుమూలన ఉన్న ఆదివాసీలకు ఇందిరమ్మ ఇళ్లు ఉన్నాయి. కానీ అదే ఇందిరమ్మ మనవడికి ఉండడానికి ఒక్క గది లేదు..'అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

**మోదీ రాజకీయాలకు ఎక్స్‌పైరీ డేట్ వచ్చేసింది**

రహస్య ఎజెండాను బయటపెట్టడంలో కాంగ్రెస్ విజయం సాధించింది. ప్రతి ఎన్నికల్లో మోదీ భావోద్వేగంతో కూడిన, విభజన రాజకీయాలు చేస్తున్నారు. వాటికి ఎక్స్‌పైరీ డేట్ వచ్చేసింది. కాంగ్రెస్ పార్టీ సైతం రాజకీయ ఫార్మాట్ మార్చుకోవాలి. టెస్ట్ మ్యాచ్‌లు ఆడటం మానేసి, 20%-%20 ఫార్మాట్ ఆడాలి..'అని రేవంత్ అన్నారు.

**నాయుడు, నితీశ్ లాంటి వారితో కేంద్రం నడుస్తోంది**

'గడిచిన పార్లమెంట్ ఎన్నికల్లో మోదీ ముమ్మాటికీ ఓటమి పాలయ్యారు. బీజేపీ ఈ దఫా 400 సీట్లు అని నినదించినా, 240 సీట్లే సాధించారు. కానీ కాంగ్రెస్ 40 నుంచి వందకు చేరింది. నంబర్లు చూస్తే ఎవరు గెలిచారో తెలుస్తుంది. ఇది బీజేపీ ఓటమి కాదు.. మోదీ ఓటమి. ఇప్పుడు నాయుడు, నితీశ్ లాంటి కొందరి సహకారంతో ప్రభుత్వం నడుస్తోంది.. ఇది మోదీ ఓటమే. 'తెలంగాణ రైజింగ్ అంటే ప్రతి ఒక్కరికీ సమా న అవకాశాలు కల్పించడం. ఇదే తెలంగాణ మోడల్. సుపరిపాలన తెలంగాణ మోడల్. దాని అర్థం సంక్షేమం, అభివృద్ధి. కేవలం సంక్షేమం చేపడితే అభివృద్ధి ఉండదు. కేవలం అభివృద్ధిపై దృష్టి పెడితే పేదలకు ఏం దక్కదు. ఈ రెండింటినీ సమతుల్యం చేయడమే సుపరిపాలన.

# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

(మొదటి పేజీ తరువాయి)

నిఫ్టీ మళ్లీ 24వేల దిగువకు చేరింది. ఆసియా మార్కెట్లయిన సియోల్, టోక్యో, షాంఘై, హాంకాంగ్ మార్కెట్లు నేడు నష్టాల్లో ముగిశాయి. దీని ప్రభావం మన మార్కెట్లపైనా పడింది. గత కొన్ని రోజులుగా మన ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ మదుపర్ల విక్రయాలు కొనసాగుతున్నాయి. సోమవారం రూ.2306 కోట్ల విలువైన షేర్లను విక్రయించడం గమనార్హం. ట్రంప్ విజయం తర్వాత డాలర్ బలపడుతుండడంతో ఇతర కరెన్సీలు బలహీన పడుతున్నాయి. ఈ క్రమంలోనే డాలరుతో రూపాయి మారకం విలువ జీవనకాల కనిష్ఠమైన 84.40 స్థాయికి చేరింది. నిరాశజనక త్రైమాసిక ఫలితాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతుండడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఉదయం లాభాల్లో ట్రేడయినప్పటికీ.. గరిష్ఠాల వద్ద ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో సూచీలు భారీగా కుంగాయి. సాయంత్రం ద్రవ్యోల్బణ గణాంకాలు వెలువడనున్న వేళ మదుపర్లు అప్రమత్తత పాటించారు. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీ మొత్తం విలువ దాదాపు రూ.6 లక్షల కోట్లు ఆవిరై రూ.436 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 79,644.95 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఉదయమంతా లాభాల్లో కొనసాగిన సూచీ.. తర్వాత నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 78,547.84 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 820.97 పాయింట్ల నష్టంతో 78,675.18 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 257 పాయింట్ల నష్టంతో 23,883.45 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ జీవనకాల కనిష్ఠమైన 84.40కు చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎన్టీపీసీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టాటా మోటార్స్ సేర్లు ప్రధానంగా నష్టపోయాయి. సన్‌ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, టీసీఎస్, రిలయన్స్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 72.29 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2599 డాలర్ల స్థాయిలో కొనసాగుతోంది.

# కులగణనలో 75 ప్రశ్నలు అవసరమా

(మొదటి పేజీ తరువాయి)

ఎందుకన్నారు. అయితే గణన ద్వారా రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడినవారిని ప్రోత్సహించవచ్చని.. సూచించారు. వికారాబాద్ జిల్లాలో కలెక్టర్, అధికారులపై గ్రామస్థులు ఆవేదనతో దాడి చేశారని.. తమ భూములు పోతాయనే ఆవేదనతోనే వారు అధికారులను అడ్డుకున్నారన్నారు. ఇకపోతే రాజకీయాల్లో దుష్ట సంస్కృతిని ప్రధాని మోదీ తీసుకొచ్చారని నారాయణ విమర్శించారు. జమిలి ఎన్నికలపై ఉన్న దృష్టి దేశ సమస్యలపై లేదని అన్నారు. ధరలు, నిరుద్యోగంపై ఎప్పుడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. జమిలి కోసమే మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలను ఆయన ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారని చెప్పారు. ఆ రెండు రాష్ట్రాల్లో గెలిస్తే జమిలి ఎన్నికల దిశగా వెళ్లాలని మోదీ చూస్తున్నారన్నారు. ఆ ఎన్నికలు ఫెడరల్ వ్యవస్థకు విరుద్ధమని చెప్పారు. మఖ్దూం భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మహారాష్ట్రలో కూటమి పొత్తులో భాగంగా ఒక స్థానంలో పోటీ చేస్తున్నామని.. ఝార్ఖండ్‌లో ఒంటరిగా బరిలో నిలిచామని నారాయణ తెలిపారు. వైకాపా అధ్యక్షుడు జగన్ (జా ఏజీణజీని) 12 ఏళ్లుగా బెయిల్‌పై ఉన్నారన్నారు. కోర్టులకు కూడా ఆయన వెళ్లడం లేదని ఆక్షేపించారు. మోదీ, అమిత్‌షా సహకారంతోనే జగన్ బయట ఉన్నారని ఆరోపించారు.

# అభివృద్ధికి బ్రేకులు వేయడంలో పీహెచ్‌డీ

(మొదటి పేజీ తరువాయి)

చంద్రాపూర్/షోలాపూర్: మహారాష్ట్రలో ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ(ఎంవీఏ)పై ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి విరుచుకుపడ్డారు. ఆ కూటమిలో ఉన్న పార్టీలన్నీ అవినీతికి మారుపేరు అని మండిపడ్డారు. అవినీతి పార్టీలు జట్టుకట్టాయని అన్నారు. అభివృద్ధికి బ్రేకులు వేయడంలో ఎంవీఏ పార్టీలు పీహెచ్‌డీ చేశాయని, కాంగ్రెస్ పార్టీ డబుల్ పీహెచ్‌డీ చేసిందని ధ్వజమెత్తారు. మంగళవారం చంద్రాపూర్, షోలాపూర్‌లో ఎన్నికల ప్రచార సభల్లో ప్రధాని మోదీ మాట్లాడారు. అభివృద్ధి చేయడం చేతకాని పార్టీలకు అభివృద్ధిని అడ్డుకోవడం మాత్రమే తెలుసని విమర్శించారు. చంద్రాపూర్ ప్రజలు రైలు మార్గం కావాలని దశాబ్దాలుగా కోరుతున్నారని, కాంగ్రెస్ కూటమి ఆ ప్రయత్నం నెరవేరనివ్వలేదని అన్నారు. మహాయుతి పాలనలో మహారాష్ట్రలో ప్రతిపక్షాలకు అందనంత వేగంతో అభివృద్ధి జరుగుతోందని వివరించారు. మరో ఐదేళ్లపాటు ఇదే వేగంతో ప్రగతి కొనసాగిస్తామని, అసెంబ్లీ ఎన్నికల్లో తమ కూటమికి అధికారం అప్పగించాలని కోరారు. బీజేపీ మేనిఫెస్టో 'మహారాష్ట్ర వికాస్ కీ గ్యారంటీ'గా మారడం ఖాయమన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అంటే అర్థం డబుల్ స్పీడ్ డెవలప్‌మెంట్ అని వివరించారు. ప్రధాని మోదీ ఇంకా ఏం మాట్లాడారంటే...

**బడుగులను కాంగ్రెస్ ఎదగనివ్వలేదు**

"దేశాన్ని పాలించడానికే జన్మించామని కాంగ్రెస్ రాజకుటుంబం భావిస్తోంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలను కాంగ్రెస్ పైకి ఎదగనివ్వలేదు. రిజర్వేషన్ల గురించి మాట్లాడితే ఆ పార్టీకి చిరాకు పుడుతోంది. దళితులు, గిరిజనులు, బీసీలు అనుభవిస్తున్న ప్రత్యేక హక్కులను ప్రశ్నిస్తూ 1980వ దశకంలో రాజీవ్‌గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రకటనలు ఇచ్చింది. ఆ పాత ప్రకటనలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ రిజర్వేషన్ వ్యతిరేక వైఖరిని వీటిని బట్టి అర్థం చేసుకోవచ్చు. సమాజాన్ని కులాల పేరిట ముక్కలు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రమాదకరమైన ఆట ఆడుతోంది. ఒకవేళ గిరిజనులను కులాల వారీగా విడదీస్తే వారి గుర్తింపు, బలం కనుమరుగవుతాయి.

# సైతాన్ సైన్యానికి నేత జగన్

అమరావతి: ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల.. వైసీపీ సోషల్ మీడియాను సైతాన్ సైన్యంతో పోల్చారు. ఈ సైతాన్ సైన్యానికి నాయకుడు జగన్మోహన్‌రెడ్డేనని అన్నారు. 'సోషల్‌మీడియాలో అసభ్యంగా పోస్టులు చేసిన విషనాగులను పట్టుకుటున్నారు. వాటిని పెంచుతున్న అనకొండను కూడా పట్టుకోవాలి' అని పరోక్షంగా జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం చేయించింది జగన్మోహన్ రెడ్డేనని షర్మిల కుండబద్దలు గొట్టారు. మహిళలపైనా, అమ్మ, చెల్లెళ్లపైనా వికృతంగా పోస్టులు పెడుతుంటే ఆపలేదంటే.. వాటి వెనుక జగన్ ఉన్నట్టేకదా అని ప్రశ్నించారు. మంగళవారం విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో షర్మిల మాట్లాడారు. 'ప్రతిపక్ష నేత హోదా ఇస్తేనే అసెంబ్లీకి వెళ్తాననడం జగన్‌కు భావ్యమేనా?, నియోజకవర్గంలో గెలిపించిన ప్రజల సమస్యలను అసెంబ్లీ వేదికగా లేవనెత్తాల్సిన బాధ్యత జగన్‌కు లేదా?' అని నిలదీశారు. అసెంబ్లీలో మైకు ఇవ్వని పరిస్థితి రావడానికి జగన్ స్వయంకృపరాధమని పేర్కొన్నారు. 'కూటమి ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశ పెడితే అసెంబ్లీకి వెళ్లరా? బడ్జెట్ పద్దులపై ప్రతిపక్షంకాక మరెవరు ప్రశ్నిస్తారు? ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టేది ఎవరు?' అని ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీసే దమ్మూ ధైర్యం లేకపోతే జగన్ సహా వైసీపీ సభ్యులు ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు వైసీపీ ఎమ్మెల్యేలకు ఆమె బహిరంగ లేఖ రాశారు. కూటమి ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా బడ్జెట్ కాదని.. కూటమి పార్టీల మరో మేనిఫెస్టోగా ఉందని విమర్శించారు.

# నేడు జార్ఖండ్ తొలిదశ పోలింగ్

నేటినుంచే అంటే బుధవారం నవంబర్ 13న జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికల తొలదశ పోలింగ్ జరగనుంది. తొలి విడత ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం 6గంటలతో నిలిచిపోయింది. తొలి దశలో రాష్ట్రంలోని 43 స్థానాలకు పోలింగ్ జరగనుంది. 683 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని 1.37 కోట్ల మంది ఓటర్లు నిర్ణయిస్తారు. 950 పోలింగ్ బూత్‌లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓట్లు వేయనున్నారు. పోలింగ్ సిబ్బందిని హెలిడ్రాపింగ్ ద్వారా 194 పోలింగ్ కేంద్రాలకు తరలించారు. దీనితో పాటు, కర్ణాటకలోని 3 అసెంబ్లీ స్థానాలు, మధ్యప్రదేశ్‌లోని బుద్ని, విజయ్‌పూర్ అసెంబ్లీ స్థానాలు, అస్సాంలోని 5 అసెంబ్లీ స్థానాలు, రాజస్థాన్‌లోని 7 అసెంబ్లీ స్థానాలు, కేరళలోని చెలక్కర అసెంబ్లీ స్థానం, వాయనాడ్ లోక్‌సభ స్థానాలకు కూడా ఎన్నికల ప్రచారం ముగిసింది. కేరళలోని

వాయనాడ్ లోక్‌సభ, చెలక్కర అసెంబ్లీ స్థానాలకు ఇదేరోజు ఉప ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఎన్నికల ప్రచారానికి తెరపడింది. రెండు చోట్లా నవంబర్ 13న పోలింగ్ జరగనుంది. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాయనాడ్ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఆమె ముందు ఎల్‌డీఎఫ్ సత్యన్ మొకేరిని అభ్యర్థిగా నిలబెట్టారు. నవ్య హరిదాస్‌ను బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. వాయనాడ్‌లో ఎన్నికల ప్రచారం చివరి రోజున ప్రియాంక గాంధీ సుడిగాలి పర్యటన నిర్వహించారు. 35 సంవత్సరాలుగా ప్రచారం చేస్తున్నానని, అయితే ఇది తన జీవితంలో అత్యంత సంతోషకరమైన ప్రచారమని ప్రియాంక అన్నారు. వయనాడ్‌లో ఎక్కడికి వెళ్లినా, తనకు అపారమైన ప్రేమ లభించిందని, ప్రచారమంతా ప్రజల ప్రేమ తనలో శక్తిని నింపిందన్నారు. కేరళవాసుల గొంతుకగా పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని ప్రియాంక అన్నారు. కలిసిన ప్రతి వ్యక్తి తనకు స్ఫూర్తినిచ్చారని, వాయనాడ్‌లో భారతదేశ సౌందర్యాన్ని చూశానన్నారు. మా అన్నయ్యను విడిచిపెట్టడం బాధగా ఉన్నప్పటికీ, అంకితభావంతో వాయనాడ్ ప్రజల కోసం పోరాడటానికి ఇక్కడకు వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు ప్రియాంక.

కర్ణాటకలోని షిగ్గావ్, చన్నపట్న, సందూర్ అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి.

# అధికారులపై దాడిని బిఆర్ఎస్ ప్రోత్సహించదు

## ప్రభుత్వ నిర్ణయంతో అమాయక రైతులు బలి

## బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వెల్లడి



**వికారాబాద్,(క్రైమ్ మిర్రర్):** అధికారులపై దాడులను బిఆర్ఎస్ ఎప్పుడూ ప్రోత్సహించదని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. వికారాబాద్ జిల్లాలోని లగచర్ల గ్రామంలో జిల్లా కలెక్టర్, రెవిన్యూ సిబ్బందిపై జరిగిన దాడి ఘటనపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. మంగళవారం వికారాబాద్ జిల్లాలో పర్యటించిన ఆర్ఎస్పీ.. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ అనాలోచిత చర్యల వల్ల అమాయక రైతులు బలవుతున్నారని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి.. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని విజయవంతంగా పాలించిన బీఆర్ఎస్ పార్టీ అధికారులపై దాడులను ప్రోత్సహించదని స్పష్టం చేశారు. అధికారులపై దాడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఏదైనా కంపెనీ ప్రారంభించే ముందు స్థానిక రైతులతో మాట్లాడి నిర్ణయాలు తీసుకోవాలి.. కానీ రైతులు సీఎం రేవంత్ రెడ్డిని కలిసే అవకాశం లేకుండా పోయిందన్నారు. రైతులు రేవంత్ రెడ్డిని కలవానుకుంటుంటే ఆయన పోలీసులను అడ్డుకుపెట్టుకుంటున్నాడని విమర్శించారు. అధికారులను కవచంగా పెట్టి సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలు తీసుకుంటున్నాడని అసహనం వ్యక్తం చేశారు. పేద రైతులు వందలాది సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్న భూములను లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని.. ఆరుగాలం కష్టపడి పంట కోతకొచ్చిన సమయానికి రైతులను అరెస్ట్ చేసి జైల్లో వేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల గ్రామంలో కలెక్టర్, ఇతర ప్రభుత్వ అధికారులపై దాడికి కారణం సీఎం రేవంత్ రెడ్డేనని ఆరోపించారు. నక్సల్ ప్రాంతంలో ఇంటర్నెట్ బంద్ చేయడం చూశాం.. కానీ రైతులు తమ భూముల కోసం కొట్లాడుతుంటే కొడంగల్‌లో ఇంటర్నెట్ బంద్ చేశారన్నారు. ఇంటర్ నెట్ బంద్ చేసి రైతులను తీవ్రవాదులుగా, దేశ ద్రోహులుగా చూస్తున్నారా..? అనేది ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. తన సొంత నియోజకవర్గం కొడంగల్ కొలిమిలా మారితే సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఢిల్లీ, కేరళ యాత్రలు చేస్తున్నాడని నిప్పులు చెరిగారు. రైతులను పరామర్శించి సంఘీభావం తెలిపేందుకు వస్తే మమ్మల్ని అడ్డుకున్నారని పోలీసుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. కాగా, వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీ ఏర్పాటుపై ప్రజాప్రాయం తెలుసుకునేందుకు వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, రెవెన్యూ సిబ్బంది మూకుమ్మడిగా దాడి చేసిన విషయం తెలిసిందే.



## భోజనం సరిగ్గా పెట్టడం లేదని రోడ్డెక్కిన విద్యార్థులు

నాగర్‌కర్నూల్, నవంబర్ 12 (ఆర్ఎన్ఎ): నాగర్‌కర్నూల్ వెల్దండ మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ వసతి గృహం విద్యార్థులు రోడ్డెక్కారు. హాస్టల్‌లో భోజనం సరిగ్గా పెట్టడం లేదని, కనీస వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం శ్రీశైలం ప్రధాన రహదారిపై బైఠాయించారు. కలెక్టర్ రావాలంటూ, హాస్టల్ వార్డెన్‌ను తొలగించాలంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. విద్యార్థుల ధర్నాతో రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థులను బుజ్జగించే ప్రయత్నం చేశారు.

## వాకింగ్ చేస్తుండగా న్యాయవాదిపై దాడి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఖైరతాబాద్‌లో దారుణం చోటు చేసుకుంది. మార్నింగ్ వాక్‌కు వెళ్లిన న్యాయవాదిపై ఓ దుండగుడు కత్తితో దాడి చేశాడు. మొబైల్ లాక్కొని పారిపోయాడు. వివరాల్లో వెళ్తే.. న్యాయవాది కల్యాణ్ ఎప్పటిలాగే మార్నింగ్ వాక్ చేస్తుండగా అకస్మాత్తుగా గుర్తు తెలియని దుండగులు అతడిపై కత్తితో దాడి చేశారు. సెల్‌ఫోన్ లాక్కున్నారు. వారి నుంచి రక్షించుకునే క్రమంలో కల్యాణ్ చేతికి గాయమైంది. చికిత్స కోసం ఓ ప్రైవేట్ దవాఖానాలో జాయిన్ అయ్యారు. కల్యాణ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మూడు బృందాలతో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. కాగా, దాడికి పాల్పడింది. సెల్‌ఫోన్స్ దొంగలించే ముఠా అయి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం రైతులతో ఆడుకుంటుంది

### ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఫైర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పత్తి, వరి ధాన్యం కొనుగోలు విషయంలో రైతులతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుకుంటున్నది. సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ చేస్తున్నట్లు డ్రామాలు ఆడుతున్నారని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఫైర్ అయ్యారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. కొనుగోళ్లు జరపకుండా పథకం ప్రకారం రైతులను దళారీలకు, మిల్లర్లకు వదిలేశారని విమర్శించారు. దీని వెనుక వందల కోట్ల అవినీతి జరిగింది. ప్రభుత్వంలో మంత్రులు దళారులు, మిల్లర్లతో కుమ్మక్కు అయ్యారని మండిపడ్డారు. పదేళ్ల కాలంలో కేసీఆర్ పండిన ప్రతి గింజను కొన్నారు. నల్గొండ జిల్లా మంత్రి రైతుల వద్ద ధాన్యం కొనకుండా అధికారులను బెదిరించారు. జిల్లా మంత్రి దళారులతో కుమ్మక్కై వందల కోట్లు వసూలు చేశారన్నారు. 2014 కు ముందు రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు మళ్లీ వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎందుకు దోపిడీకి గురి అవుతున్నారో సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటి వరకు ఒక్క గింజ సన్న వడ్లు ప్రభుత్వం కొనలేదని, సమాధానం చెప్పడానికి అధికారులు భయపడుతున్నారని తెలిపారు. ప్రజలు మర్చిపోయారు అంటున్న కేసీఆర్‌ను చూసి రేవంత్ రెడ్డికి ఎందుకు భయం అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో ప్రజల తిరుగుబాటు మొదలయిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని వాడుకుని రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు రేవంత్ రెడ్డిని చూసి భయపడుతున్నారని చెప్పారు. కలెక్టర్ మాపైన దాడి జరగలేదని చెప్పారు. ప్రభుత్వం కేసులు ఎందుకు పెడుతున్నదని ప్రశ్నించారు. రాష్ట్రంలో మేధావులు కొడంగల్‌కు వెళ్లి రావాలని హితవు పలికారు. కొడంగల్ నియోజకవర్గంలో అధికారులను అడ్డుకోవాలని బీఆర్ఎస్ పిలుపు ఇవ్వలేదని స్పష్టం చేశారు. ఢిల్లీకి 25 సార్లు సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి ఎవరి కాళ్లు మొక్కారో ప్రజలకు తెలుసన్నారు. కేటీఆర్ ఢిల్లికి వెళ్లింది కాంగ్రెస్, బీజేపీ పార్టీల బండారం బయటపెట్టడానికి అని పేర్కొన్నారు. ఎవిడెన్స్ కోసం బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. దానికి మాజీ ఎమ్మెల్యేలు సమాధానం ఇస్తారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అవినీతిపై బండి సంజయ్, కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.

## తెలంగాణకు వస్తే గొర్రెల వ్యాపారం ఎలా జరుగుతుందో చూడొచ్చు

### 10 మంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి తీసుకోలేదా..?

### మల్లిఖార్జున ఖర్గేకు కేటీఆర్ చురకలు



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** అణిచివేసేందుకు, ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చేందుకు ప్రధాని మోదీ ఎమ్మెల్యేలను గొర్రెలు కొన్నట్లు కొంటున్నారని కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఖర్గే ఒకసారి తెలంగాణ వచ్చి చూస్తే.. ఇక్కడ గొర్రెల వ్యాపారం ఎంత బాగా నడుస్తుందో చూసి ఆశ్చర్యపోతారని విమర్శించారు. అతి పెద్ద గొర్రెల కొనుగోలుదారుడిని అందించినందుకు కాంగ్రెస్‌కు కృతజ్ఞతలు అంటూ వ్యంగ్యంగా చెప్పారు.బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకున్నారని కేటీఆర్ అన్నారు. వాళ్లలో కొందర్ని కొనుగోలు చేశారని.. మరికొందరిని బెదిరించారని తెలిపారు. కానీ అలా పార్టీ మారిన ఎవరూ కూడా తమ పదవికి రాజీనామా చేయాలని పేర్కొన్నారు. ఆ 10 మంది ఎమ్మెల్యేలు ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో వారికి కూడా తెలియని దయనీయ పరిస్థితి ఉందని విమర్శించారు. వారిని ప్రెస్ కాన్ఫరెన్స్‌లో నిలబెట్టి దీనిపై అడగాలని ఖర్గేను డిమాండ్ చేశారు. వాళ్లందరూ కూడా కోర్టులకు, తమ పదవి పోతుందేమోనని గజగజ వణికిపోతున్నారని తెలిపారు. సోమవారం నాడు మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మల్లిఖార్జున ఖర్గే ప్రధాని మోదీపై విరుచుకుపడ్డారు. విపక్షాలను అణిచివేసేందుకు, ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చేందుకు ఎమ్మెల్యే గొర్రెలను కొన్నట్లుగా కొంటున్నారని ఆరోపించారు. నలుగురు వ్యక్తులు ( మోదీ, అమిత్‌షా, అదానీ, అంబానీ) నలుగురు కలిసి దేశాన్ని నడిపిస్తున్నారని విమర్శించారు. మోదీ అబద్దాల కోరు అని.. తన వాగ్దానాలను ఎప్పుడూ నెరవేర్చలేదని అన్నారు.

## గిరిజనులపై దాడుల చేయడం దుర్మార్గం

### మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్



**మహబూబాబాద్, (క్రైమ్ మిర్రర్):** సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గ కొడంగల్‌లోని లెగచెర్లలో గిరిజనులపై పోలీసులు దాడులు చేయడం అమానుషమని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్సీ నివాసంలో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లో 13వేల ఎకరాల భూమి ఉండగా, ఇక్కడ కాదని కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో ఫార్మా కంపెనీ తీసుకొచ్చేందుకు రేవంత్ రెడ్డి ఎందుకు ఆరాటపడుతున్నారని ఆమె ప్రశ్నించారు. పచ్చని పొలాల మధ్య ఫ్యాక్టరీ పెట్టడం వల్ల పొల్యూషన్‌తో చుట్టుపక్క గ్రామాల ప్రజలకు ఇబ్బంది వాటిల్లుతుందని నిన్న అధికారులు పోతే రైతులు అడ్డగించారన్నారు. రైతుల బాధలను అర్థం చేసుకోకుండా అర్ధరాత్రి పోలీసులు వేల సంఖ్యలో వెళ్లి గిరిజనులను అరెస్టు చేసి కొట్టడాన్ని కొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నాం. నీ సొంత నియోజకవర్గంలోనే రైతులను మెప్పించలేని రేవంత్ రెడ్డి రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలను ఎలా మెప్పిస్తారని ఆమె సూటిగా ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తెలంగాణ ప్రజలు చేసుకున్న పాపమా అని నిలదీశారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన పథకాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. ప్రజలను ఇబ్బంది పెడుతున్న సీఎం రేవంత్‌పైనే కేసులు పెట్టాలన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత 11 నెలల కాలంలో ఇప్పటికీ 25 సార్లు ఢిల్లీ వెళ్లారని, ఆరోపించారు. ప్రజల సమస్యలు పక్కకు పెట్టి హైదరాబాద్ నుంచి ఢిల్లీకి, ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు చెక్కర్లు కొట్టడమే సరిపోతుందని విమర్శించారు.



## శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్న హరీశ్‌రావు

**రాజన్న సిరిసిల్ల,(క్రైమ్ మిర్రర్):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మంగళవారం దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు ఆలయ అర్చకులు హరీశ్ రావుకు ఘన స్వాగతం పలికారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా, మంగళవారం కోరుటల్లో ఉదయం 8 గంటలకు కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యే రైతు పాదయాత్ర వెంకటాపూర్, మేడిపల్లి, తాటిపెల్లి, చల్‌గల్ మీదుగా జగిత్యాలకు చేరుకోనున్నది. చల్‌గల్ సమీపంలో హరీశ్ రావు పాదయాత్రకు సంఘీభావం తెలియజేసి, అక్కడి నుంచి జగిత్యాల జిల్లా కేంద్రానికి వచ్చి సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం కలెక్టరేట్‌కు వెళ్లి వినతిపత్రం సమర్పించనున్నారు.

## రైతుల ఇష్ట ప్రకారమే భూసేకరణ జరగాలి

### గ్రామాలల్లో పోలీసులను మోహరించడం దారుణం : ఈటల రాజేందర్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** భూసేకరణ రైతుల ఇష్టప్రకారం జరగాలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కొడంగల్ చుట్టుపక్కల మండలాల్లో ఇంటర్నెట్ సేవలు, కరెంటు బంద్ చేసి వందల మంది పోలీసులను గ్రామాల్లో మోహరించి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కలెక్టర్, అధికారులపై దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని, అయితే రైతులపై అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకునేది లేదని వెల్లడించారు. భూసేకరణ రైతుల ఇష్ట ప్రకారం జరగాలి తప్ప.. బలవంతంగా తీసుకునే అధికారం ప్రభుత్వానికి లేదన్నారు. గతంలో ముచ్చర్లలో ఫార్మా సిటీ కోసం భూములు సేకరించినప్పుడు ఆ సమయంలో ప్రతిపక్షంలో ఉన్న ఇదే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించదని ఆయన గుర్తుచేశారు. అప్పుడు వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు భూములు గుంజుకుని రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులపై దాడిని ఖండిస్తున్నామని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. దుద్యాల ఘటన ఘటన వెనుక రాజకీయ కుట్ర ఉందని చెప్పారు. దాడి వెనుక ఎవరున్నా సహించేది లేదని చెప్పారు. ఘటనపై పూర్తి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

## పంతాలకు పోవద్దని సిఎంకు ఆనాడు చెప్పా

### జీవనాధారం పోతుందన్న ఆందోళనలో రైతులు: అరుణ



**వికారాబాద్,(క్రైమ్ మిర్రర్):** ఫార్మాసిటీ విషయంలో పంతాలకు పోవద్దని గతంలోనే సీఎం రేవంత్‌రెడ్డికి తాను సూచించినట్లు భాజపా ఎంపీ డీకే అరుణ అన్నారు. భూములు ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా లేరని అన్నారు. తమ జీవనాధారం పోతుందని ఆందోళనలో వారు ఉన్నారని అన్నారు. పట్టా భూముల జోలికి వెళ్లొద్దని హెచ్చరించినట్లు గుర్తు చేశారు. ఈ మేరకు వికారాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. 'ఫార్మాసిటీ మాకొద్దని గతంలో రైతులు ధర్నా చేశారు. రైతులకు మద్దతుగా నేను ధర్నాకు వెళ్లినప్పుడు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చారు. ప్రాణాలు పోయినా సరే.. ఫార్మాసిటీ ఏర్పాటును అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల్లో ఏవైనా పరిశ్రమలు పెట్టుకోమని రైతులు చెప్పారు. భూములు పోతే జీవనాధారాన్ని కోల్పోతామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంత ప్యాకేజీ ఇచ్చినా.. భూములు ఇవ్వబోమని ఆనాడే తేల్చి చెప్పారని డీకే అరుణ తెలిపారు.ఇదిలావుంటే కొడంగల్ చుట్టుపక్కల మండలాల్లో ఇంటర్నెట్ సేవలు, కరెంటు బంద్ చేసి వందల మంది పోలీసులను గ్రామాల్లో మోహరించి అరెస్టు చేయడాన్ని భాజపా తీవ్రంగా ఖండిస్తోందని ఆ పార్టీకి చెందిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.

ఎడిటోరియల్



# అన్నదాతలకు చుక్కలు చూపిస్తున్న పాలకులు

### ధాన్యం పండించినా కొనుగోళ్లు అంతంతమాత్రమే

### ఏటా చిత్తవుతున్న వరి, పత్తి, సోయా రైతులు

ఆరుగాలం క ష్టపడి కష్టనష్టాలకోర్చి పంట పండిస్తే చివరిలో అమ్ముకునేందుకు అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారు. ప్రభుత్వం ఏదైనా పంటలు అమ్ముకోవడం దుర్లభంగా మారుతోంది. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఊరూరా ధాన్యం కొనుగోలు కేంద్రాలంటూ ఊదరగొట్టారు. మిల్లర్లకు మద్దతుగానే నిలిచారు. ఇప్పుడు అదే పరిస్తితి ఉంది. మార్కెట్ కమిటీలు ఉత్సవ విగ్రహాల్లా మారాయి. వరి కావచ్చు, పత్తి, సోయా, కంది ఇలా ఏ పంటయినా రైతులు చిత్తవ్వాల్సిందే. వానాకాలంలో పంటలు బాగా పండి దిగుబడులు ఆశాజనకంగా ఉండటంతో ఈసారి చేసిన అప్పులైనా తీరుతాయని అనుకుంటున్న రైతులకు ఆశాభంగమే ఎదురవుతోంది. ఓ పక్క పంట చేతికొచ్చే సమయంలో అకాలవర్షాలు దెబ్బతీస్తుం టే..మరోపక్క మిల్లర్లు సిండికేట్‌గా మారి మద్దతు ధరకు మంగళం పాడుతున్నారు. మద్దతు ధరతో పాటు ఐదువందల రూపాయలు బోనస్ ఇస్తామని ప్రభుత్వం అంటున్నా రైతుకు మద్దతు దక్కడం లేదు. వరికోతలు ప్రారంభమైన తొలినాళ్ళలో సన్నరకం వడ్లు క్వింటా రూ.2500 నుండి రూ.2600 వరకు ధర పలికింది. కోతలు ముమ్మరంగా జరుగుతుండటం.. వందల ట్రాక్టర్లలో ధాన్యం మిల్లులకు వస్తుండటంతో మిల్లర్లు ఒక్కసారిగా ధరను తగ్గించేశారు. నల్లగొండ జిల్లా,మిర్యాలగూడ ప్రాంతంలోని మిల్లర్లు అంతా సిండికేట్‌గా మారి మిల్లులకు వచ్చిన ధాన్యం కొనుగోలు చేయకుండా కృత్రిమ కొరత సృష్టిస్తూ మద్దతు ధరను తుంగలో తొక్కుతున్నారు. దీంతో ఆగ్రహించిన అన్నదాతలు రోడ్డెక్కారు. అయినా ప్రభుత్వ అధికారులు, మంత్రులు చర్యలకు దిగలేదు. మంత్రులు మాటలతోనే కాలం వెళ్లబుచ్చు తున్నారు. సన్నరకం వడ్లు మిల్లులకు ఇబ్బడిముబ్బడిగా వస్తుండటాన్ని ఆసరాగా తీసుకున్న మిల్లర్లు ధరను పడేశారు. ఇప్పుడు క్వింటా ధర కేవలం రూ.2100 నుండి రూ.2200 రూ పాయల వరకే పలుకుతోంది. అన్నదాతలు తప్పనిసరి స్థి తుల్లో వచ్చినకాడికి చాలు అన్నట్లుగా అమ్ముకుంటున్నారు. కానీ మిల్లర్లు అంతా ఒక్కటై అసలు కొనుగోళ్ళే నిలిపివేశారు. దీంతో వందల ట్రాక్టర్లు మిల్లుల ముందు బారులు తీరాయి. మిర్యాలగూడ మిల్లుల వద్ద ట్రాక్టర్లను రోడ్లపై పెట్టి ధర్నా చేశారు. నార్కట్‌పల్లి టు అద్దంకి.. మిర్యాలగూడ టు హుజూర్‌నగర్ రహదారిపై గంటపాటు రాస్తారోకో చేయడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ధాన్యం కోనుగోళ్ళు ప్రారంభించడంతో పాటు మద్దతు ధర పెట్టాలని అన్నదాతలు డిమాండ్ చేశారు. అధికారులు, పోలీసులు అక్కడకు చేరుకోని రైతన్నలకు నచ్చచెప్పి రాస్తారోకో విరమింపజేశారు. అనంతరం మిల్లుల్లో

ధా న్యం కొనుగోలు ప్రారంభించడంతోధర్నాను విరమించారు. నిజానికి ప్రభుత్వంలో ఎవరు ఉన్నా పక్కాగా ధాన్యం కొనుగోళ్లు సాగడం లేదు. తేమ శాతం 17లోపు ఉండాలనే నిబంధన పెట్టింది. సన్నధాన్యం కోసింది కోసినట్లుగానే పచ్చివడ్లు వస్తుండటంతో కొనుగోలు కేంద్రాల్లో వాటిని కొనుగోలు చేయడంలేదు. దీంతో అన్నదాతలు కొంతరేటు తక్కువైనా మిల్లులకు తరలించి అమ్ముకుంటున్నారు. ఇప్పటివరకు ఏఒక్క సెంటర్‌లో కూడా సన్నధాన్యం గింజ కూడా కొనుగోలు చేయలేదు. కానీ అధికారులు ట్రక్‌షీట్లు మాయచేసి కొనుగోలు చేసినట్లుగా బోనస్ కొట్టేసే ప్రమాదం ఉందని రైతులు అభిప్రాయపడుతున్నారు. ఇకమరోవైపు పత్తి రైతులదీ ఇదే దారి. మద్దతు ధరలు దక్కడం లేదు. సోమవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పత్తి కొనుగోళ్లు బంద్ చేస్తున్నట్టు జిన్నింగ్ మిల్లులు ప్రకటించాయి. సీసీఐ, రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఇకపై పత్తి కొనుగోలు చేయబోమని రాష్ట్ర జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లుల యాజమాన్యాల సంఘం ప్రకటించింది. ఆదివారం సమావేశమైన సంఘం నేతలు పత్తి కొనుగోళ్ల నిలిపివేతకు సంబంధించి కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, సీసీఐ సీఎండీకి లేఖ రాశాయి. పత్తి కొనుగోలులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) అమలు చేస్తున్న అడ్డదిడ్డ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు లేఖలో పేర్కొన్నాయి. ఈ సీజన్‌లో తెలంగాణలో రైతుల నుంచి పత్తి కొనుగోలుపై సీసీఐ ఎన్నడూ లేని విధంగా కొర్రీలు పెడుతున్నది. రెండు రోజుల క్రితం సీసీఐ తీసుకున్న నిర్ణయం ఇటు మిల్లులకు, అటు రైతులకు శరాఘాతంగా మారింది. మొన్నటి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 318 జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు చేసేది. క్లస్టర్ల వారీగా విభజించి మొదటి మిల్లులో సామర్థ్యం మేరకు కొనుగోళ్లు పూర్తయిన తర్వాతే మరో మిల్లులో కొనుగోళ్లు ప్రారంభిస్తుంది. అప్పటి వరకు మిగిలిన మి ల్లుల్లో ఎలాంటి కొనుగోళ్లు ఉండవు.

ఈ విధం గా నల్గొండ జిల్లాలో మొత్తం 23 జిన్నింగ్ మిల్లులు ఉండగా కేవలం 7 మిల్లుల్లోనే కొనుగోళ్లు జరుగుతున్నాయి. దీంతో మిగిలిన మిల్లుల పరిధిలోని రైతులు ఈ ఏడు మిల్లులకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. తద్వారా రైతులపై రవాణా భారం పడుతున్నది. ఈ కొత్త విధానాన్ని ఎత్తేయాలని జిన్నింగ్ మిల్లులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు. అయితే పత్తి కొనుగోలు భారం నుంచి తప్పించుకొనేందుకే సీసీఐ ఉన్నతాధికారులు ఇలాంటి కుట్రలు చేస్తున్నట్టుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతులు నష్టపోయినా పర్వాలేదు.. ప్రభుత్వానికి

# కాశ్మీర్‌ను రావణకాష్టం చేయడమే వారి లక్ష్యం !



కాశ్మీర్‌ను రావణకాష్టంగా రగల్చడమే అక్కడి రాజకీయ పార్టీల లక్ష్యంగా ఉంది. దానిని రగల్చడం ద్వారా చలి మంటలు కాచుకున్న అబ్దుల్లాలు, ముఫ్తీలు ఇప్పుడు 370 రద్దుతో దిక్కుతోచకుండా ఉన్నాయి. పాక్ తీవ్రవాదులకు వత్తాసు పలికేలా రాజకీయ పార్టీల చర్యలు ఉన్నాయి. ఇందుకు కాంగ్రెస్ పార్టీ కూడా మినహాయింపు కాదు. అడపాదడపా అది చి÷-చు పెడుతూనే ఉంటుంది. ఉగ్రవాదులను ప్రాణాలతో పట్టుకో వాలని ఫరూక్ అబ్దుల్లా అంటారు. అలాగే పాక్‌తో చర్చలు జరపాలని కూడా ఆయన కోరుకుంటాడు. 370 ఆర్టికల్ ఎత్తేయాయలని సిఎం పీఠం అధిష్టించిన చిన్న అబ్దుల్లా పట్టుబడుతున్నారు. కాంగ్రెస్ సహా అన్ని పార్టీలకు కాశ్మీర్ భూతల స్వర్గంగా ఉండాలి. అక్కడి హిందువులు ఊచకోతలకు గురవ్వాలి. మతమార్పిళ్లకు ఆజ్యం పోయాలి. ఇలా దాదాపుగా 70 ఏళ్ల అరాచకం సాగింది. మరోమారు దానినే కొనసాగించాలని ఈ పార్టీలు పట్టుబడుతున్నాయి. జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో 370 ఆర్టికల్ పునరుద్ధరణ కోరుతూ యుద్ధవాతా వరణం సృష్టించారు ఆర్టికల్ 370 పునరుద్ధరించాలంటూ ఇంజనీర్ రషీద్ సోదరుడు, అవామీ ఇత్తెహాద్ పార్టీ ఏకైక ఎమ్మెల్యే ఖుర్షీద్ షేక్ ప్లకార్డు ప్రదర్శించి తమ కుత్సిత బుద్ధిని ప్రదర్శించారు. ఎమ్మెల్యేలు పరస్పరం దాడి చేసుకోవడం దారుణం కాక మరోటి కాదు. ఐదేళ్ళక్రితం కేంద్రం తొలగించిన 370, 32 (ఏ)లను తిరిగి పునరుద్దరించాలంటూ పీడీపీ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టింది. బీజేపీ అడ్డుపడటంతో రచ్చ సాగింది. నేషనల్ కాన్ఫరెన్స్,కాంగ్రెస్ జాతి వ్యతిరేకశక్తులతో, ఉగ్రవాదులతో చేయికలిపారంటూ బిజెపి పార్టీ విమర్శలు చేయడం జరిగింది. నిజానికి ఇక్కడ జరుగుతున్నది ఇదే. జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో ప్రత్యేక ప్రతిపత్తి అంశం ఘర్షణకూ, గందరగోళానికీ కారణాకి కాంగ్రెస్, నేషనల్ కానఫరెన్స్‌లు బాధ్యత వహించాలి. 370 ఆర్టికల్ ఉంటే ఇష్టారాజ్యంగా ఏలవచ్చన్నది ఈ రెండు పార్టీల వ్యూహం. గత 70 ఏళ్లలో ఇది రుజువయ్యింది. ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం ఉగ్రవాద నిర్మూలనకు పాటుపడకుండా ఇప్పుడు తేనెతుట్టెను కదపడం మంచిది కాదు. ఇప్పటికైనా కాశ్మీర్‌లో రాజకీయ అధికారం అనుభవించిన పార్టీలు బుద్ధి తెచ్చుకోకుంటే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని గుర్తించాలి. కేంద్రం కూడా పరిణామాలను చూసి జాగ్రత్తగా అడుగులు వేస్తోంది. కంఠంలో ప్రాణం ఉండగా ప్రత్యేకప్రతిపత్తికి సంబంధించిన 370 ఆర్టికల్ పునరుద్దరణ జరగదని ప్రధాని మోడీ హెచ్చరించారు. ఆర్టికల్ 370 ముగిసిన చరిత్ర. ఇది పెట్టడం ద్వారా నాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పెద్ద తప్పిదమే చేశారు. దానిని సరిదిద్దడం ద్వారా ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షాలు దేశానికి మేలు చేశారు. అందుకే దాని ఊసెత్తడమే దేశద్రోహమని ఖచ్చితంగా బీజేపీ నేతలు, దేశ ప్రజలు ఆగరహిస్తున్నారు. మరోపక్క ప్రత్యేకప్రతిపత్తిని అభ్యర్థించడం ద్వారా ఎన్నికల ప్రచారంలో తాను ప్రజలకు ఇచ్చిన హామీకి అనుగుణంగా నేషనల్ కాన్ఫరెన్స్ అడుగులు వేసినట్టూ అయింది. ప్రత్యేకప్రతిపత్తి, ఇతర రాజ్యాంగబద్ధమైన హామీలు కల్పించే విషయంలో కొత్తగా ఎన్నికైన జమ్మూకశ్మీర్ ప్రజాప్రతినిధులతో కేంద్రం చర్చలు ఆరంభించాలని ఆ తీర్మానం కోరింది. అలనాటి 370 రద్దు నిర్ణయాన్ని తప్పుబట్టకుండా, ఇప్పుడు ఆ సంఖ్యను ప్రస్తావించ కుండా తీర్మానం చేయడం వల్ల ఏ ప్రయోజనమూ లేదని పీడీపీ వాదిస్తోంది. 370 ఆర్టికల్ ద్దు తరవాత ఐదేళ్ళుగా అక్కడ పరిస్థితులు ఇప్పుడిప్పుడే దారికి వస్తున్నాయి. అయితే దీనిని వమ్ము చేయాలని పాక్ ప్రేరేపిత తీవ్రవాదులు యత్నిస్తూనే ఉన్నారు. ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని పక్కన పెట్టి అక్కడ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, ఉగ్రవాదులను ఏరివేసే చర్యలకు దిగడం మంచిది. ఆ పార్టీ నేతృత్వంలోని కూటమి ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. జమ్ము కాశ్మీర్‌కు

ప్రత్యేక ప్రతిపత్తి కల్పిస్తూ రాజ్యాంగంలో 370 ఆర్టికల్ పొందుపర్చడం ద్వారా నెహ్రూ అక్కడ అగ్గి రాశారు. ఆక్రమిత కాశ్మీర్ గురించి మాట్లాడకుండా 370 గురించి మాట్లాడడం దారుణం కాక మరోటి కాదు. కేంద్రంలో రెండవ తడవ 2019లో బిజెపి అధికారంలోకి రాగానే ఏకపక్షంగా 370 ఆర్టికల్‌ను, అందుకనుగుణమైన 35-ఎను తొలగించింది. ఒక రాష్ట్రంగా ఉన్న జమ్ము కాశ్మీర్‌ను జమ్మూకాశ్మీర్, లడఖ్ అనే రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. దీంతో దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. ఇది ప్రజల ఆకాంక్ష అన్నది విపక్ష పార్టీలు గుర్తించాలి. 370 ఆర్టికల్ ద్వారా జమ్ము కాశ్మీర్‌కు లభించిన ప్రత్యేక హోదాను పునరుద్ధరించాలని కోరుకోవడంలో అర్థం లేదు. అసలు ప్రత్యేక హోదాలన్న డిమాండ్లు లేకుండా చేయాలి. 370 ఆర్టికల్ రద్దు చేశాక నెలల పర్యంతం భద్రతా బలగాల పహారాలో ఉగ్రవాదుల ఏరివేత కొనసాగుతోంది. అయినా పక్కలో బల్లెంలా పాక్ తన కుయుక్తులను ఆపడం లేదు. దీనిని నిలదీయాల్సిన కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలు అది పక్కన పెట్టి పాత 370 కోసం డిమాండ్ చేయడం కేవలం రాజకీయ లబ్ది కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇన్నేళ్లు ్గా తిరుగులేని అధికారం అనుభవించిన కాశ్మీర్ పార్టీలు,కాంగ్రెస్‌లు తమ విద్వేష రాజకీయాలను కొనసాగిస్తోంది. జమ్ము కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ ద్వారా అక్కడి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలి. అలాగే ప్రత్యేక హోదాను కాశ్మీర్‌కే కాకుండా దేశంలోని ఏ ఇతర రాష్ట్రాలకు ఆమోదించరాదు. ఇది దేశ ఐక్యతను దెబ్బతీస్తుంది. రాజ్యాంగంపై వారికి నమ్మకం కలిగించడం, ఈ దేశ పౌరులమన్న విశ్వాసం పెంపొందించడం ద్వారా కాశ్మీరీలు రాజకీయ పార్టీల కుయుక్తులకు దూరంగా ఉండాలి. కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగం. దీనిని ఎవరూ కాదనలేరు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను కూడా రాబట్టాలి. ఇప్పుడు అందుకోసం పోరాడాలి. అపపుడే పాక్ కుయుక్తులను కట్టిపెట్టలం.

(ఆధ్యాత్మిక చింతన)

# ఎక్కువ మందికి దర్శనం కలిగించేలా చర్యలు

### టిటిడి పలు రకాల నిర్ణయాలతో భక్తులకు ఊరట

సామాన్యులు ఎక్కువ మందికి శ్రీవారి దర్శనం కల్పించేలా టిటిడి చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో కొంత ఫలితం కనిపిస్తోంది. సుప్రభాతం నుంచి ఏకాంత సేవవరకు పలు సేవలు విఐపి బ్రేక్ దర్శనాలు, సర్వదర్శనాలు కలిపి శ్రీవారిని భక్తులు దర్శించుకునేందుకు టిటిడి ఎంతో ప్రయత్నిస్తోంది. క్యూలైన్ మేనేజ్మెంట్ లో కొత్త కొత్త ఆలోచనలు చేస్తోంది. ఎక్కువమంది సామాన్య భక్తులకు వెంకన్న దర్శనం కల్పించాలని తపిస్తోంది. వారాంతపు రోజుల్లో శని, ఆదివారాల్లో అత్యధిక మంది భక్తులకు శ్రీవారిని దర్శించుకునేలా టీటీడీ చర్యలు చేపట్టినట్లు ప్రకటన విడుదల చేసింది.ఈ నేపథ్యంలో

గత శని, ఆదివారాల్లో 1,72,565 మందికి టీటీడీ శ్రీవారి దర్శనం కల్పించగా శనివారం 88,076 మంది, ఆదివారం 84,489 మంది భక్తులు స్వామి వారిని దర్శించుకునే అవకాశం కల్పించింది. ఇందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది.ఇందులో భాగంగానేరెండు రోజుల్లో 1,72,565 మందికి శ్రీవారి దర్శనం కల్పించినట్లు టిటిడి పేర్కొంది.శ్రీవారి దర్శనాల్లో సామాన్య భక్తులకు పెద్దపీట వేసే ప్రయత్నం చేసినట్లు కొత్త విధానాన్ని తెరమీదికి తెచ్చింది. నారాయణగిరి షెడ్ల వద్ద ఏర్పాటు చేసిన సర్వీస్ లైన్ ను భక్తులకు అందుబాటులోకి తెచ్చింది. సర్వీస్ లైన్ ద్వారా క్యూలైన్ లో వేచి ఉండే సమయం తగ్గించింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లు, నారాయణగిరి షెడ్లు నిండిపోయాక భక్తులను ఆలయం బయట కిలోమీటర్ల కొద్ది క్యూ లైన్‌లో నడిపించ కుండా సర్వీస్ లైన్ ను వినియోగించింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్, ఔటర్ క్యూలైన్లు, నారాయణగిరి షెడ్ల ను నిరంతరం పర్యవేక్షించిన టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకుల సహకారంతో భక్తులకు క్యూలైన్లలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టింది. క్యూలైన్లలోని భక్తులకు అల్పాహారం, పాలు, తాగు నీటిని 24 గంటలు పంపిణీ చేసిన టిటిడి భక్తులకు స్వామివారిని దర్శించుకునేందుకు అన్నీ ఏర్పాట్లు చేసింది. దీంతో సర్వీస్ లైన్ సామాన్య భక్తుడికి నడక సమయాన్ని సేవ్ చేసింది. ఎక్కువ సమయం క్యూలైన్ లో ఉండకుండా శ్రీవారిని దర్శించుకునే భాగ్యం కలిగింది.తిరుమలలో రద్దీ ఉండే రోజులు, వారాంతపు సెలవు దినాలు, పర్వదినాల్లో టీటీడీ ఎక్కువమంది భక్తులకు గతంలోనూ దర్శన అవకాశం కల్పించింది. సుప్రభాతం నుంచి ఏకాంత సేవ వరకు పలు సేవలు, విఐపి సిఫారసు లేఖలు, శ్రీవాణి టికెట్స్, ప్రత్యేక ప్రవేశ దర్శనం టైం స్లాటెడ్ టోకెన్లు, సర్వదర్శనం టోకెన్లతో భక్తులు శ్రీవారిని దర్శించుకునే భక్తులు రోజుకు 90 వేల దాకా కూడా దర్శించుకున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ఇందుకు టిటిడి క్యూలైన్ మేనేజ్మెంట్ చేసింది. ఇప్పుడు సర్వీస్ లైన్ సహకారంతో రెండు రోజులకు లక్ష 70 వేల మంది భక్తులకు దర్శనం కల్పించిన టిటిడి రెండు రోజులకు దాదాపు 1.80 లక్షల మందికి పైగానే భక్తులకు స్వామివారి దర్శనాన్ని కల్పించింది.

# మొక్కుబడిగా కొనుగోలు కేంద్రాలు

మొక్కుబడిగా పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి భారీగా ఆంక్షలు విధించడంతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ తీరుపై రైతులు, రైతు సంఘాల నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పత్తి క్వింటాలుకు రూ.7,521 మద్దతు ధర ప్రకటించినా రూ.5,500 దాటి కొనడం లేదు. ఈ ఏడాది ఎకరాకు రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకూ పెట్టుబడి అయిందని చెప్పారు. ఎకరాకు కనీసం 15 క్వింటాళ్ల దిగుబడి వస్తే కొంతవరకు కోలుకుంటామని, ఇటీవల కురిసిన అధిక వర్షాలకు బాగా నష్టం వాటిల్లిందని తెలిపారు. తేమ శాతం 8 నుంచి 12 లోపు ఉంటేనే సిసిఐ కేంద్రాల్లో పత్తిని కొనుగోలు చేస్తున్నారని, 12 శాతం దాటితే వెనక్కి పంపిస్తున్నారని రైతులు చెప్తున్నారు. ఎ÷-లాస్టిక్ గోతాల్లో కాకుండా లూజుగా పత్తి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆంక్షలు విధిస్తున్నారు. తేమ శాతం 18 శాతం ఉన్నా కొనుగోలు చేయాలని వారు కోరుతున్నారు. సిసిఐ నిబంధనలు కఠినంగా ఉన్నాయని, వాటిని వెంటనే సడలించాలని ఎపి రైతు సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కంచుమాటి అజరుకుమార్ డిమాండ్ చేశారు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 80 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయి. వాటిలో కేవలం 12 జిన్నింగ్ మిల్లుల్లోనే సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలకు వచ్చిన వారికి ఆంక్షలు తీవ్ర ఆటకంగా మారాయి. సిసిఐ ఆంక్షలను సాకుగా చూపి దళారులు పెద్ద ఎత్తున రంగప్రవేశం చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వాతావరణంలో మార్పులతో



పత్తి నాణ్యత తగ్గిందంటున్నారు. ప్రధానంగా తేమ శాతం 12 శాతం మించరాదని సిసిఐ నిబంధన విధించింది. ప్రస్తుతం 18 నుంచి 20 శాతం వరకు తేమ ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. దీంతో, రైతులు పత్తిని ఆరబెట్టుకుని ఇళ్లలో నిల్వ చేసుకోవడం ఇబ్బందిగా మారింది. ఆరబెట్టుకోవడానికి, నిల్వ చేసుకోవడానికి స్థలం లేక పొలం నుంచి ఇంటికి తీసుకొచ్చిన వెంటనే అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మద్దతు ధరకు కొనేనాధుడు కరువయ్యాడు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 4.40 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయాల్సి ఉండగా, ఈ ఏడాది విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. గుంటూరు జిల్లాలో 53,500, పల్నాడు జిల్లాలో 1.65 లక్షల ఎకరాల్లోనే సాగు చేశారు. మొత్తంగా దాదాపు 50 శాతం విస్తీర్ణంలో సాగు తగ్గినా ధర పెరగడం లేదు. ఎకరాకు సగటున 15 క్వింటాళ్లు ఉత్పత్తి వస్తుందని ఆశించినా ఈ ఏడాది పది క్వింటాళ్లు కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. పెరిగిన ఖర్చులు, తగ్గిన దిగుబడులతో క్వింటాలుకు రూ.10 వేలు ధర ఉంటే తప్ప గిట్టుబాటు కాదని పెదకూరపాడు రైతు ఎం.రామారావు తెలిపారు.


# భూదాన్ భూములపై అధికారుల ఆరా..!

## ఎలికట్ట, దూసకల్ భూదాన్ భూములను పరిశీలించిన రెవెన్యూ యంత్రాంగం

## క్రైమ్ మిర్రర్ కథనాలకు స్పందన

## ఆర్డీవో ఆదేశాలతో భూదాన్ భూముల వివరాలను సేకరించిన అధికారులు









క్రైమ్ మిర్రర్ కు స్పందన....!

ఫరూఖ్ నగర్ మండలంలో భూదాన్ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయంటూ క్రైమ్ మిర్రర్ దిన పత్రికలో ' దూసకల్ భూదాన్ భూమి హాంఫట్', ఎలికట్ట లో అలా దూసకల్ లో ఇలా' , అనే శీర్షికన ప్రచురితమైన కథనాలకు రెవెన్యూ అధికారులు స్పందించారు. షాద్ నగర్ ఆర్డీవో సరిత ఆదేశాల మేరకు ఫరూఖ్ నగర్ తహశీల్దార్ పార్థ సారథి తన సిబ్బందితో కలసి దూసకల్, ఎలికట్ట గ్రామాల లో ఉన్న భూదాన్ భూములను సందర్శించి పూర్తి వివరాలు సేకరించారు.

**పెద్ద ఫైలే ఉందట...**

ఫరూఖ్ నగర్ మండలం లోని ఎలికట్ట గ్రామంలోని 191, 193 సర్వే నెంబర్ల భూమికి సంబంధించి తహసీల్దార్ తమ సిబ్బందితో కలసి అక్కడికి వెళ్ళినప్పుడు ఈ భూములకు సంబంధించి పెద్ద ఫైలే ఉందని ఒకరు తహసీల్దార్ దృష్టికి తేవడం జరిగింది. అయితే ఆ పెద్ద ఫైలు ఏదో తమకు ఇవ్వాలని తహసీల్దార్ వారిని ఆదేశించినట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఆ భూములు ప్రోహిబిటెడ్ లో ఉంచినట్లు ఆ ఫైలు తెచ్చి ఇవ్వాలని వారికి సూచించినట్లు తహసీల్దార్ తెలిపారు.

**దూసకల్ భూదాన్ భూమి లో**

ఇక దూసకల్ గ్రామంలోని సర్వే నెంబరు 189 భూముల్లో సేల్ డీడ్ లు జరిగినట్లు గుర్తించామని, రికార్డులను పరిశీలించి సంబంధించిన వారికి నోటీసులు ఇవ్వడంతో పాటుగా సర్వే నెంబరు ను పూర్తిగా బ్లాక్ లిస్ట్ లో పెట్టడం జరుగుతుందన్నారు.

## రాజకీయా ఉనికి కోసం ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్న బిఆర్ఎస్ : కప్పాటి పాండురంగారెడ్డి



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) రాజకీయా ఉనికి కోసం ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి ప్రజలు రెచ్చగొట్టడం కేటీఆర్, హరీష్ రావు కే చెల్లిందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్, మీడియా కో అర్డినేటర్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రములో విలేకరులకు అందజేసిన పత్రికా ప్రకటనలో పాండురంగా రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గం కొడంగల్ని ఇతర నియోజకవర్గాలకు దీటుగా అభివృద్ధి చేయలన్న తలంపుతో పరిశ్రమలను ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న సంకల్పంతో కాలుష్య రహిత ఫార్మా సిటి ఎర్పాటు కోసం రైతుల అభిప్రాయ సేకరణకు వెళ్లిన అధికారులపై జరిగిన ధాడికి సమర్ధించేలా బిఅర్ఎస్ అగ్రనాయకులు కేటీఆర్, హరీశ్ రావులు కొడంగల్ రైతుల పచ్చటి పోలాలనుండి వెల్లగొడుతన్నారంటూ ఆరోపణలు చేయడం సిగ్గుసేటు అని, వారు అధికారంలో వున్న సమయంలో మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలలోని పదిహేను వేల ఎకరాలలో బలవంతంగా సేకరించిన రైతుల భూములు పచ్చటి పొలాలు కావా మహేశ్వరం, ఇబ్రహీంపట్నం రైతుల పట్ల ఎందుకు ఇంత వివక్ష ఇక్కడి ప్రాంత రైతులు రైతులు కారా అని పాండురంగా రెడ్డి ప్రశ్నించారు. ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి రైతులను రెచ్చగొట్టి తద్వారా రాజకీయంగా ఉనికిని వాడుకోవాలన్న కేటిర్, హరీశ్ రావు కుట్రలు పలించవని శాంతి భద్రతలకు విగాతం కలిగించాలన్న కుటిల నీతిని ప్రజలు గ్రహించాలని పాండురంగా రెడ్డి కొరారు.



## గోవులను తరలిస్తున్న రెండు టాటా ఏసీ వాహనం పట్టివేత

**కోదాడ:నవంబర్ 12(క్రైమ్ మిర్రర్) :** కోదాడ మునగాల మండలం గ్రామ శివారులో మునగాల ఎస్సై తన సిబ్బందితో వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా కోదాడ వైపు నుండి హైదరాబాదు వైపు వెళుతున్న రెండు టాటా ఏసీ వాహనాలను ఆపి పరిశీలించగా రెండు వాహనాలలో ఆవులు ఉన్నట్లు గుర్తించారు. వాహన డ్రైవర్లను పట్టుకోవడానికి ప్రయత్నించగా ఒక వాహనం డ్రైవరు పరారీకాగా మరొక వాహన డ్రైవర్ను పట్టుకొని విచారణ చేయగా తన పేరు గొడ్ల బాబ్జి తండ్రి అప్పారావు వయసు 39 సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లి జిల్లా నామవరం గ్రామానికి చెందిన వ్యక్తిగా వివరాలు తెలిపాడు. రెండు వాహనాలలో గోవులను జగ్గంపేట నుండి హైదరాబాద్ కలేబాకు తీసుకు వెళుతున్నట్లు తెలిపాడు. రెండు వాహనాలలో కలిపి 17 గోవులను తరలిస్తున్నట్లు, కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామని. పట్టుకున్న గోవులను హైదరాబాదులోని గోశాలకు తరలించినట్లు మునగాల ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ ప్రకటనలో తెలిపారు.

## సమగ్ర సర్వేకు ప్రజల సహకారం ఎంతో ముఖ్యం

### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్‌చంద్ర



**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వేకు ప్రజల సహకారం ఎంతో ముఖ్యం అని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమంలో భాగంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఎన్యుమరేషన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్‌లోని ఓల్డ్ విలేజ్, 11వ డివిజన్‌లోని దర్గాఖలీజ్‌ఖాన్, 17వ డివిజన్‌లోని మిడ్ సిటీ కాలనీ, 18వ డివిజన్‌లోని ఇందిరమ్మ కాలనీ, 19వ డివిజన్‌లోని ఇంద్రరెడ్డినగర్, అభ్యుదయ నగర్ కాలనీలలో సందర్శించి పరిశీలించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సి.వెంకట్‌రెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


## ఇంటిపట్టాల హామీ ఏమైంది!!??

### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

### డీడీలు కట్టిన వారు నష్టపోవాల్సిందేనా!!??




**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 12:** జీ.ఓ.నెం 76 ద్వారా ఇంటి పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికీ ఎన్నికల సమయంలో ఇంటి పట్టాలు ఇస్తానని ఎంఎల్ఏ ఇచ్చిన హామీ ఏమైందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రశ్నించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణంలో ఎన్నో ఏళ్ళుగా నివాసముంటున్న వారికి యాజమాన్య హక్కులు కల్పించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం జీ.ఓ.76 ప్రవేశ పెట్టగా సుమారు 2 వేల మందికి పైగా దరఖాస్తులు చేసుకున్నారని దరఖాస్తుతో పాటు డబ్బులు కూడా కట్టారని ఎన్నికల కోడ్ అమలులోకి రాగానే పట్టాల పంపిణీ ప్రక్రియను నిలిపివేశారని ఎన్నికలు జరిగి 11 నెలలు దాటినా నేటికీ పట్టాల పంపిణీ ప్రక్రియ ప్రారంభికపోవడంతో ఇల్లులు కొనుగోలు,అమ్మకాలు జరగక ప్రజలు ఆర్థికంగా నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,బహుజన కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి, వంగా రవిశంకర్, పోలే కనకరాజు, ఇసం మురళి తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇచ్చిన బండి రమేష్

**క్రైమ్ మిర్రర్, కూకట్ పల్లి :** పేదలు, బడుగు బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆశాజ్యోతిలా ఉపయోగపడుతుందని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. గతంలో ఏడాది గడిచినా చెక్కులు రాకపోయేవని.. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో అతి తక్కువ సమయంలోనే ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానంద నగర్‌కు చెందిన వి.టీం, ఆర్గనైజింగ్ సెక్రటరీ సతీష్ రెడ్డికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బండి రమేష్ అందించారు. తనకు ఆర్థికసాయం అందేలా చేసిన వి టీం, ప్రెసిడెంట్ దేవరింటి మస్తాన్ రెడ్డితో పాటు కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్, సతీష్ రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయాణ, డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సమగ్ర కులగణన సర్వేకు సహకరించండి

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు భారీ వెంకన్న



**కోదాడ నవంబర్ 12 (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణనా సర్వేను మండల ప్రజలందరు సహకరించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు భారీ వెంకన్న కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కులగణన సర్వే భారత రాజ్యాంగ ముల సిద్ధాంతం పై ఆధారపడిందని తెలిపారు. మంగళవారం నడిగూడెం మండలం రామాపురం గ్రామంలో అధికారులు సమగ్ర సర్వే నిర్వహించటం జరిగింది ఈ సర్వేలో ముఖ్యఅతిథిగా మండల ఎమ్మార్వో సరిత గారు మరియు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నందగిరిలో విద్యుత్ శాఖ అధికారుల పొలం బాట




**క్రైమ్ మిర్రర్, పెగడపల్లి:** రైతులు లో వోల్టేజ్ సమస్య రాకుండా కెపాసిటర్లు బిగించుకోవాలని, విద్యుత్ ప్రమాదాల పట్ల పాటించవలసిన జాగ్రత్తలు తెలియజేయడానికి టీజీఎస్ పి డి సి ఎల్ డి. ఈ రాజిరెడ్డి ఆధ్వర్యంలో నందగిరి గ్రామంలో పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఈ రాజిరెడ్డి మాట్లాడుతూ.. రైతులు వారి వ్యవసాయ పొలాల వద్ద స్టార్టర్లు, ఫ్యూజులు , స్టార్టర్ బాక్సులు నాణ్యతగా ఉండేలా చూసుకోవాలన్నారు. మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న తర్వాత డిమాండ్ నోటీసు ఆందాన వ్యయ వివరాలు పూర్తిగా తెలుగులో అందించడం జరుగుతుంది. విద్యుత్ పరంగా ఏదైనా సమస్యలుంటే విద్యుత్ సిబ్బందికి, టోల్ ఫ్రీ నంబరు 1912 కు సమాచారం అందించాలని సూచించారు. పొలాల చుట్టూ అక్రమంగా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయవద్దని, తద్వారా రైతులు, పశువులు ప్రమాదాలకు గురికాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి ఏ.డి. ఈ వరుణ్ కుమార్, ఏ.ఈ వెంకట్ రెడ్డి, పెగడపల్లి విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పోటీ కార్యక్రమాలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బడంగ్పేట్ లోని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థలో ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు విద్యార్థులకు వివిధ రకాల పోటీ కార్యక్రమాలు నిర్వహించుచున్నారు. విద్యార్థులతో పాటు ఇతరులకు గ్రంథాలయలపై అవగాహన కల్పించుటకు పెద్ద ఎత్తున పోటీ కార్యక్రమాలు నిర్వహించుచున్నామని ఈ పోటి కార్యక్రమాలలో అధిక సంఖ్యలో పాల్గొనాలని గ్రంథాలయ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

# డబ్బులిచ్చి..దాడులు..!

## ఓర్వలేక బీఆర్ఎస్ చిల్లర రాజకీయాలు..!

**ఉనికికోసం లగచర్ల లడాయి రాద్ధాంతం..!**

**బీఆర్ఎస్ నేతల పరామర్శ వ్యవహాం సిగ్గుచేటు..!**

**తాండూరు, చేవెళ్ల ఎమ్మెల్యేలు మనోహర్ రెడ్డి.. కాలే యాదయ్య ...!**



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** కలెక్టర్, అధికారుల దాడుల వెనుక బీఆర్ఎస్ పార్టీ సూత్రదారులు ఉన్నారని,డబ్బులు పంచి దాడులు చేయించారని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆరోపించారు.మంగళవారం వికారాబాద్‌లో జరిగిన మీడియాతో తాండూర్,చేవెళ్ల ఎమ్మెల్యేలు మనోహర్ రెడ్డి,కాలే యాదయ్య మాట్లాడారు. లగచర్లలో జరిగిన అధికారులపై దాడి సభ్య సమాజం తలదించుకోవాల్సిన అంశంగా మారిందన్నారు. గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నేతలు ఓర్వలేని పనికి నిదర్శనమన్నారు. దీని వెనుక కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు ఉన్నారని అన్నారు.పదేళ్లు అధికారంలో ఉన్నప్పటికి వికారాబాద్ జిల్లాకు బీఆర్ఎస్ పార్టీ చేసిందేమి లేదన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి జిల్లాకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు.ఇందులో భాగంగా లగచర్లలో ఫార్మాసిటీని ఏర్పాటు చేస్తున్నారని అన్నారు.మెడికల్ ఇన్సిట్యూట్స్, ఇంజనీరింగ్ కాలేజీలు తదితర అభివృద్ధి ప్రాజెక్టులు తీసుకవస్తుంటే..కండ్లు మండి ఓర్వలేక బీఆర్ఎస్ కార్యకర్తలతో అధికారులపై దాడులు చేయించారని అన్నారు. ఇందుకు సుమారు రూ.1కోటి నుంచి రూ. 50లక్షల దాక కార్యకర్తలకు పంచిపెట్టారని ఆరోపించారు.రాజకీయంగా ఓర్వలేక డబ్బులు ఇచ్చి దాడులు చేయించారని విమర్శించారు.బీఆర్ఎస్ పార్టీకి జనాలలో ఆధరణ కోల్పోవడంతో కావాలనే అధికారులపై దాడులు చేయించడం దురదృష్టకరమన్నారు.అధికారులపై దాడి చేసిన వారిని మాజీ స్పీకర్ మధుసూదన చారి,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,డా.మెతుకు ఆనంద్,నరేందర్ రెడ్డి,శుభప్రద్ పటేల్ లు పరామర్శించేందుకు రావడం సిగ్గుచేటన్నారు.లగచర్ల లడాయిని రాజకీయ ఉనికి కోసం రాద్దాంతం చేస్తున్నారని విమర్శించారు.మునుముందు జరిగే కేటీఆర్ అరెస్టు పర్వాలను కూడా తప్పుదోవ పట్టించేందుకు రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు.అదేవిధంగా ఫార్మాసిటి వివాదంలో

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలి

**సీఎం రేవంత్ రెడ్డి కి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి**


హైదరాబాద్ (క్రైమ్ మిర్రర్) జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు తొలి టర్మ్ లోనే కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలు, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీకి ఇండ్ల స్థలాలకు సంబంధించిన ఉత్తర్వులు ఇచ్చినందుకు తాము ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి దన్యవాదాలు తెలియజేస్తూనే, మిగతా జర్నలిస్టు సొసైటీలకు, సొసైటీలలో సభ్యత్వం లేని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వెంటనే కేటాయించాలని, దాదాపు 40 ఏండ్లుగా జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డికి గుర్తు చేశారు. హైదరాబాద్ తో పాటు ఆయా జిల్లాలు, మండల కేంద్రాలలో ఇంకా వేలాది మంది జర్నలిస్టులు ఇండస్థలాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారని, కొందరికి హౌసింగ్ సొసైటీల్లో సభ్యత్వం ఉందనీ, మరికొందరికి లేదని, వీరందరి కోసం ప్రభుత్వం ప్రత్యేక విధానం ద్వారా ఇండ్లస్థలాలు కేటాయించాలని, జర్నలిస్టులు ఇప్పటికే ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సామాజిక బాధ్యతలు(సోషల్ రెస్పాన్సిబులిటీ) నిర్వహిస్తు న్నారని, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషిస్తున్నారని ఈనేపథ్యంలో మ్యానిఫెస్టో ప్రకారం తొలి టర్మ్ లోనే జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తు రెండో టర్మ్ లో ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పడం న్యాయం కాదని ఇప్పటికే జర్నలిస్టులు ఇళ్ల స్థలాల విషయంలో తీవ్ర ఆందోళన చెందుతున్నారని, ఇంకా ఏ మాత్రం జాప్యం జరిగినా మరింత ఆందోళన చెందుతారని ప్రభుత్వం వెంటనే స్థలాల గుర్తింపు ప్రక్రియ చేపట్టి అర్హులైన జర్నలిస్టులందరికీ ఈ టర్మ్ లోనే ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన బడంగ్పేట్ మేయర్



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని 5వ డివిజన్ వినాయక హిల్స్ కాలనిలో బీటీ రోడ్ల నిర్మాణం పనులు, 32వ డివిజన్లోని సీతా హెూమ్స్ కాలనీలో డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో డీఈఈ జ్యోతి రెడ్డి, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, గౌరా రమాదేవి, బోయపల్లి దీపికా శేఖర్ రెడ్డి, ఏఈఈ వినీల్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, ఎదుళ్ల ప్రతాప్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, కానీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్ హెూమియో అధినేత సాయి వైకుంఠ డాక్టర్ రవికిరణ్ యాదవ్ కి ఆహ్వానము



**మంచిర్యాల ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** ఈ నెల 19 న 71వ అఖిల భారత సహకార వారోత్సవాలు భీమారం మండలం కాజిపల్లి గ్రామంలో నవంబర్ 19 తారీకున జరిగే 71వ అఖిల భారత సహకార వారోత్సవాలకు ముఖ్య అతిథిగా రావాలని మంగళ వారం హైదరాబాద్ అమిర్ పేట్ లో మాస్టర్ హెూమియో అధినేత సాయి వైకుంఠ ట్రెస్ట్ చైర్మన్ డాక్టర్ రవికిరణ్ యాదవ్ గని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానం చేసి ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగింది అని తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ తెలిపారు కార్యక్రమం లో యం కె రాజేష్ వెంకటేష్ పాల్గొన్నారు



## లార్డ్స్ ఒలంపియాడ్ లో వార్షిక క్రీడోత్సవాలు

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) బడంగ్పేట్ లోని లార్డ్స్ ఒలంపియాడ్ పాఠశాలలో వార్షిక క్రీడోత్సవాలను ఘనంగా నిర్వహించారు. లార్డ్స్ పాఠశాలల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి లు కాగడాతో క్రీడోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మరియు వైస్ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో రాణించినట్లయితే మానసికంగా దృఢంగా తయారవుతారని మంచి క్రమశిక్షణ అలవడుతుందని తెలియజేశారు. కబడ్డీ, ఖో ఖో వంటి క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను లార్డ్స్ యాజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, లార్డ్ ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శంకర్ పల్లి మండలంలోని గ్రామాలలో జరుగుతున్న సమగ్ర కుటుంబ

### సర్వే తీరును పరిశీలిస్తున్న ఎంపీడీవో వెంకయ్య గౌడ్



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్ పల్లి మండలంలోని గ్రామాలలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని శంకర్ పల్లి మండల ప్రజా పరిషత్ అధికారి వెంకయ్య గౌడ్ కోరారు. మంగళవారం మండలంలోని మహారాజ్ పేట్, గోపులారం, పిల్లిగుండ్ల గ్రామాలలో జరుగుతున్న కుటుంబ సమగ్ర సర్వే తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలు ఇంటికి వచ్చిన అధికారికి అడిగిన ప్రశ్నలకు జవాబులు ఇవ్వాలని కోరారు. మీ కుటుంబ సర్వే వివరాలు బయట ఎవరికి తెలియ వని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## కులగణన పర్యవేక్షణ అధికారులకు జ్యూట్ బ్యాగుల పంపిణీ

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి బడంగ్ పేట్ నగరపాలక సంస్థ పరిధిలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వేకు సంబందించి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి 38 మంది పర్యవేక్షణ అధికారులకు కులగణన సర్వేకు సంబందించిన వివిధ పత్రాలను బద్రపరచుకొనుటకు జూట్ బ్యాగులను పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సరస్వతి, డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేలో కెఎన్ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్

**ఆమనగల్ (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతి ఇంటి వారు తప్పకుండా పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కెఎన్ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ అన్నారు. అమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ లో ఎస్జిటి టీచర్లు సంతోషి, స్వప్న, ఆశవర్కర్ సరోజ, ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్, బుక్ కీపర్ మంగ ఆధ్వర్యంలో జరిగిన కుటుంబ సర్వేలో విజయ్ రాథోడ్ పాల్గొని అధికారులు చేపడుతున్న సర్వేను పరిశీలించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి వివరాలు సేకరించడానికి ఎన్యూమరేటర్లు ఇంటి వద్దకు వచ్చే వారికి పూర్తి సమాచారం ఇచ్చి సహకరించాలని, సర్వే వలన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ వివరాలతో ప్రభుత్వం బీద ప్రజలకు అన్ని విధాలుగా సహకరించడానికి ప్రయత్నిస్తారని అన్నారు.



# విద్యార్థినీలకు 'పొదెం' భరోసా ...!!

- లక్ష్మీనగరం ఈఎంఆర్ఎస్ స్కూల్ సందర్శన.
- విద్యార్థినిలు, స్టాఫ్ తో ప్రత్యేక సమావేశం.
- ర్.సి.ఓకు 'పొదెం' పలు సూచనలు.
- స్టూడెంట్స్ విద్యా ప్రగతికి కృషి సల్పాలి
- తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య.



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 12 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం లక్ష్మీ నగరం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈ.ఎం.ఆర్.ఎస్ )ను తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్, భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య, గిరిజన గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారి కె. నాగార్జున రావు గారితో కలిసి మంగళవారం ఉదయం సందర్శించారు. ఇటీవల ఈ రెసిడెన్షియల్ స్కూల్లో ఓ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం సంఘటన నేపథ్యంలో పొదెం వీరయ్య ఈ స్కూల్ ని సందర్శించడం గమనార్హం. ఆర్.సి.ఓ కె నాగార్జున రావు ని తీసుకొని పాఠశాల కి వెళ్లి మరీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీలతో, స్టాఫ్ తో విడివిడిగా సమావేశమై పొదెం వీరయ్య అనేక సంఘటనలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి అంశాన్ని కులంకషంగా విని, అనేక వివరాలను ఆయన రాబట్టారు. చదువుకునే పిల్లలు ఇటువంటి సంఘటనలకు పాల్పడటం సరైంది కాదని, పాఠశాల నిర్వహణ తీరులో మార్పులు రావాలని, విద్యా ప్రగతి దేయంగా ప్రతి ఒక్కరు కష్టంచి పని చేయాలని, ఈ క్రమంలో విద్యార్థినిల యొక్క సమస్యలను కూడా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. పిల్లల విద్య, ఆరోగ్యం పై దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆర్సీఓకు తెలిపారు. పిల్లలకు యోగ, అనేక మంచి విషయాలకు సంబంధించిన కౌన్సిలింగ్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. మోటివేషనల్ క్లాసెస్ నిర్వహించాలని సూచించారు. అనారోగ్య బారిన పడిన పిల్లల పట్ల శ్రద్ధ పెట్టాలని, తరచూ వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ఉన్నతాధికారులు కూడా తరచూ, విద్యాసంస్థలను పరిశీలించాలని, తద్వారా మెరుగైన విద్యతోపాటు, హాస్టల్స్ నిర్వహణ సజావుగా ఉండేలా దోహదపడుతుందని ఈ సందర్భంగా ఆర్సిఓ దృష్టికి తీసుకువచ్చారు. ఇటీవల జరిగిన సంఘటనలు మరలా పునరావతం కాకూడదని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పిల్లల ఎడ్యుకేషన్ స్కిల్స్ ను పొదెం పరిశీలించారు. పిల్లల రీడింగు, రైటింగ్ స్కిల్స్ ను పరిశీలించి తగు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం ఆదివాసి సంఘాల నేతలతో కూడా పొదెం ముచ్చటించారు ఈ కార్యక్రమంలో అన్ని శాఖల మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 13-11-2024


# ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో సత్వర చర్యలు చేపట్టాలి

## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య.



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 12 :** ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని, నెల రోజుల్లో పరిష్కరించి వాటి నివేదిక అందజేయాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరం లో భూ, అట్రాసిటీ సమస్యలపై రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ, ఇతర శాఖల అధికారులతో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్,జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో రాహుల్, అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు తో కలసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలో నమోదైన అట్రాసిటీ కేసులు, వాటి పురోగతి వివరాలను డీఎస్పీలు రెహమాన్, సతీష్ , కమిషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన పలు భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల గురించిన వివరాలను కమిషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల పరి ష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు ఛైర్మన్ ను కోరారు.

ఈ సందర్భంగా భూ వివాదాలకు సంబంధించిన కేసులు, అట్రాసిటీ కేసుల పరిష్కారం ఎన్ని రోజుల్లో జరుగుతుందని కలెక్టర్ మరియు పోలీస్ అధికారులను ఛైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో ఎంతమంది బాధితులకు పరిహారం అందిందని వివరాలను జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ని అడిగి తెలుసుకున్నారు. పంచాయితీ, విద్యాశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా ఉపాధి కల్పనా శాఖ, జిల్లా వ్యవసాయ శాఖ, వైద్య శాఖ ల పరిధిలో ఎంతమంది ఎస్సీ ఎస్టీ ఉన్నారు,ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి తీసుకుంటున్న చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో కస్తూరిబా మరియు అంగన్వాడీ కేంద్రాలు ఎన్ని ప్రభుత్వ భవనాల్లో ఉన్నాయి ఎన్ని అద్దె భవనాల్లో ఉన్నాయి అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఎన్ని పాఠశాలలలో పనులు చేపట్టారు, ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. త్వరితగతిన కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా ప్రతి నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే తప్పకుండా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు సూచించారు. గ్రామాలలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కు అన్ని కులాలు హాజరయ్యేలా అధికారులు చూడాలన్నారు. సివిల్ రైట్స్ డే నిర్వహణ కు సంబంధించి సంవత్సర కాలానికి తహసీల్దార్, ఎస్సై కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. సివిల్ రైట్స్ డే అవగాహన కార్యక్రమాల్లో భాగంగా భూ సమస్యలు, మూఢనమ్మకాలు, తదితర సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సివిల్ రైట్స్ డే ను నిర్వహించకపోతే చర్యలు ఉంటాయన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల బాధితులకు పరిహారం అందే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. భూముల సమస్యలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయాలన్నారు. బాధిత ఎస్సీ ఎస్టీలకు కమిషన్ అండగా నిలుస్తుందన్నారు. మెస్ చార్జీలు పెంచినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో ఎస్టి, ఎస్సీ లకు ప్రత్యేక కోర్టు మంజూరుకు కృషి చేస్తానన్నారు. భద్రాచలం మొబైల్ కోర్టు న్యాయమూర్తి నియామకానికి తగిన చర్యలు తీసుకున్నట్లు త్వరలోనే అన్నారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలో, కస్తూరిబా విద్యాలయాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి నెలకొన్న సమస్యలను గుర్తించాలని, వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని కమిషనర్ బక్కి వెంకటయ్య అన్నారు.

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో నమోదైన మొత్తం కేసులపై తహసీల్దారుల నుండి ప్రాథమిక నివేదికలు అందాయని, వాటిపై 30 రోజులలో పరిష్కరించి సమగ్ర నివేదికను కమిషన్ కు అందజేస్తామని తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో గడిచిన 10 సంవత్సరాలలో 893 ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదయాయని, వాటిలో 31 కేసులు పెండింగ్లో ఉన్నాయని 30 రోజుల్లో పరిష్కరించి సమగ్ర నివేదికలు కమిషన్ కు అందిస్తామని తెలియజేశారు. భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలు జిల్లాలో అధికంగా ఉన్నారని, వారి యొక్క సమస్యలు మరియు భూ తగాదాలు త్వరితగతిన పరిష్కరించడానికి అధికారులు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ కంపెనీలు మాత్రమే కాకుండా ప్రైవేటు సంస్థలలో కూడా ఎస్సీ ఎస్టీలకు ఉపాధి కల్పనలో రిజర్వేషన్ కల్పించాలని దానికి గాను చర్యలు చేపట్టాలని కమిషనర్ ను కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, రాష్ట్ర ఎస్ టి ఎస్ సి కమిటీ సభ్యులు రాంబాబు నాయక్, నారాయణ, ప్రవీణ్,ఆర్టీవోలు మధు, దామోదర్ రావు, షెడ్యూల్ తెగల అభివృద్ధి శాఖ అధికారి అనసూయ, జిల్లా అధికారులు, తాసిల్దారులు ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు ఏనుమూరి లక్ష్మీబాయి, రవికుమార్, లావుడియా సామ్య, లకావత్ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బీజేఎంసీలో సర్వేకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు

## కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర

గండిపేట్, (క్రైమ్ మిర్రర్) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర తెలిపారు. సమగ్ర ఇంటింటి కుంటుంబ సర్వేలో భాగంగా ఎన్యుమరేషన్ ప్రక్రియను కమీషనర్ శరత్ చంద్ర కార్పోరేషన్ పరిధిలోని 8 వ డివిజన్ లోని ఓల్డ్ విలేజ్, 17 వ డివిజన్‌లో మిడ్ సిటీ కాలనీ, 19 వ డివిజన్లలో అభ్యుదయ నగర్ కాలనీలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్(కలన్)గ్రామంలో కుటుంబ సర్వేను పరిశీలించిన ఎంపీఓ




**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం రాంపూర్(కలన్)గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి సర్వేను మంగళవారం పిట్లం మండల ఎంపీఓ,గ్రామ స్పెషల్ ఆఫీసర్ యాదగిరి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సర్వే చేస్తున్న ఏన్యుమాటేర్లకు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం నిర్దేశించిన ఫారంలో సామాజిక,ఆర్థిక,విద్య,ఉద్యోగ, ఉపాధి,రాజకీయ,కుల వివరాలను గ్రామంలోని ప్రతి కుటుంబం నుంచి వివరాలు సేకరించి నమోదు చేయడం జరుగుతుందని,ఎన్యుమారేటర్లు ఎలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తగా వివరాలను పొందుపరచాలని,గ్రామంలోని ప్రజలు ఏన్యుమారేటర్లకు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి భాస్కర్,కారోబార్ కృష్ణ,ఎన్యుమారేటర్లు బస్వయ్య, శ్వేత,గంగజమున,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


# కొనసాగుతున్న ఇంటింటి సామాజిక తనిఖీ..



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలో గత వారం రోజుల నుండి ఉపాధి హామీ పనులపై సామజిక తనిఖీ కొనసాగుతుంది.. ఈ సందర్భంగా వట్టిపల్లి గ్రామ పంచాయతీ నందు ఎస్ఆర్పి వెంకన్న, డిఆర్పి వీరాంజనేయులు నేతృత్వంలో మంగళవారం ఇంటింటి తనిఖీ నిర్వహించారు. కూలీలను, రైతులను కలిసి పనులు చేసిన ప్రదేశాల వివరాలు, వచ్చిన వేతనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తనిఖీ చేస్తూనే ఉపాధి హామీ పనులపై వార్డు సభల ద్వారా అవగాహన కల్పించారు. గ్రామంలో ఈ నెల 8 నుండి తనిఖీ మెదలు పెట్టినట్లు, 13న తనిఖీ వివరాలను గ్రామసభ పెట్టి బహిర్గతం చెయ్యనున్నట్లు సమాచారం. అనంతరం 14న మండలంలో ప్రజావేదిక పెట్టి ప్రిసైడింగ్ అధికారి వద్ద ఆయా గ్రామాల వారిగా జరిగిన అవినీతిని, తప్పులను, పనుల నాణ్యతను వెల్లడించనున్నారు. ఈ సామాజిక తనిఖీ వల్ల ఉపాధి హామీ మరింత పటిష్టం కానున్నట్లు, తద్వారా అవినీతి తగ్గి ప్రజలకు సరైన రీతిలో వేతనాలు అందనున్నాయి. ఈ తనిఖీలో వీఆర్పి శంకర్, రైతులు, కూలీలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ను కలిసిన నార్సింగి మార్కెట్ కమిటీ సభ్యులు



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** నార్సింగి మార్కెట్ అభివృద్ధికి నూతన కమిటీ సభ్యులు సహకరించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. మంగళవారం నార్సింగి మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గ ఛైర్మన్‌గా కోట వేణు గౌడ్, డైరెక్టర్లుగా బాలిరెడ్డి, కుమార్, లక్ష్మి శ్రీ, శ్రీకాంత్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ మేరకు నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మార్కెట్ అభివృద్దిలో చిరకాల ముద్ర వేయడానికి శ్రమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, మణికొండ మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారానికి చర్యలు


## - బీఆర్ ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ్ల



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** మణికొండ మున్సిపల్ పరిధిలో ఎలాంటి సమస్యలు తలెత్తినా సత్వర చర్యలు తీసుకుంటామని బీఆర్ ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ్ల అన్నారు. మంగళవారం నెమిలినగర్ ప్రాంతంలో ప్రాజాభిప్రాయ సేకరణలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు స్పందించిన మున్సిపల్ అధికారులు వీధి దీపాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ్ల మాట్లాడుతూ.. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని వివరించారు. ఈ కార్యక్రమంలో గోరుకంటి విఠల్, సహదేవ్, తిరుపతయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యుమరేషన్ ప్రక్రియను పరిశీలించిన బీజేఎంసీ కమిషనర్ శరత్ చంద్ర

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమాన్ని ఎలాంటి సమస్యలు లేకుండా చొరవతో పని చేయడం జరుగుతుందని




కార్పోరేషన్ కమిషనర్ బీ.శరత్ చంద్ర తెలిపారు. సమగ్ర ఇంటింటి కుంటుంబ సర్వేను పురస్కరించుకొని కార్పోరేషన్ లోని ఐదవ డివిజన్ నర్సారెడ్డి కాలనీ, 13వ డివిజన్లలో హిమగిరి నగర్ కాలనీ, 15వ డివిజన్లలో శాంతి నగర్ కాలనీ ఎన్యుమరేషన్ ప్రక్రియను కమీషనర్ శరత్ చంద్ర పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల ఘటన కేసులో నిందితులకు రిమాండ్...!



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** కలెక్టర్, అధికారులపై దాడి ఘటనలో ప్రధాన నిందితులకు కోర్టు రిమాండ్ విధించింది. లగచర్లలో ఫార్మా సిటీకి సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్, జిల్లా అధికారులపై కొంతమంది రైతులు దాడి చేయడం కలకలం రేపింది. కేసులో నిందితులను పోలీసులు వైద్య పరీక్షలు నిర్వహించి, కొడంగల్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు, అందులో 16 మందికి రిమాండ్ విధించారు.పరిగి పోలీస్‌స్టేషన్‌లో మొత్తం 55 మంది రైతులను పోలీసులు విచారించారు. విచారణ అనంతరం 39 మంది రైతులను విడుదల చేయగా, 16 మందిని మరింత లోతుగా విచారించారు. ఈ ఘటనను తెలంగాణ పోలీస్‌శాఖ తీవ్రంగా పరిగణిస్తోంది. అధికారులపై దాడి కేసులో ప్రధాన నిందితుడు బీఆర్ఎస్ పార్టీకి చెందిన సురేశ్‌గా గుర్తించారు. మణికొండ ప్రాంతంలో నివసించే సురేశ్ ఈ ఘటనకు పక్కా ప్రణాళికతో లగచర్లకు వచ్చి గ్రామస్తులను రెచ్చగొట్టినట్లు పోలీసులు భావిస్తున్నారు.



# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఏర్పుల కుమార్

గండిపేట్, (క్రైమ్ మిర్రర్) : నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులైన ఏర్పుల కుమార్ మార్కెట్ అ భివృద్ధిలో చెరగని ముద్ర వేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఆకాంక్షించారు. ఏర్పుల కుమార్ నియమితులు కావడంతో ఎమ్మెల్యేను ఏర్పుల కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఏర్పుల కుమార్ మాట్లాడుతూ.. తనకు ఈ అవకాశం ఇచ్చిన పార్టీకి, ఎమ్మెల్యేకు రుణపడి ఉంటానని తెలిపారు.

# మునగ సాగు సన్న చిన్నకారు రైతులకు ఒక వరం

**కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**మునగ పంటలు సాగుపై రైతులు మక్కువ చూపాలి.**

**దేశవ్యాప్తంగా ములగ సాగుకు మంచి గిరాకి ఉంది.**

ఉపాధి హామీ పథకం ద్వారా మునగ సాగుకు పెట్టుబడి సాయం పొందండి.



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 12 :** రైతులు ఏళ్లనాటి వ్యవసాయం చేస్తూ ఆర్థికంగా ఎదగలేకపోతున్నారని. అందుకనే రైతులు ఆధునిక వ్యవసాయం వైపు మొగ్గుచూపి ఉద్యాన పంటలు సాగు చేసి అధిక లాభాలు పొందాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రైతులకు సూచించారు. మంగళవారం చంద్రుగొండ రైతు వేదికలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారిని, జిల్లా అడిషనల్ కలెక్టర్ విద్యా చందన ఆధ్వర్యంలో చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, మండలాల రైతులకు మునగ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని రైతులకు మునగ సాగు వల్ల జరిగే లాభాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నో ఏళ్ల నుండి మన తరతరాలుగా మన తాతలు, ముత్తాతలు, చూపించిన బాటలోనే వ్యవసాయం చేసుకుంటూ జీవన ఉపాధి పొందుతున్నామని. కానీ నేటికీ కూడా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందటం లేదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రైతులు వాణిజ్య పంటలే కాకుండా ఉద్యాన పంటలు కూడా తక్కువ ఖర్చులో సాగు చేసి అధిక లాభాలు పొందే అవకాశాలు ఉన్నాయన్నారు. అందులో ప్రధానంగా మునగ సాగు ద్వారా దేశవ్యాప్తంగా మంచి డిమాండ్ తో పాటు ఆరోగ్యాన్ని పెంపొందించే మంచి ఔషధ గుణాలు కలిగిన పంటగా పేరుపొందిందన్నారు. ఈ మునగసాగు కేవలం మునగ కాయలతోనే కాకుండా మునగ ఆకులు, మునగ గింజలు, కూడా అమ్ముకునే అవకాశం ఉందన్నారు. ఈ సాగు ద్వారా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, రాష్ట్రాల్లోని రైతులు అధిక లాభాలు పొందుతున్నారన్నారు. భద్రాద్రి జిల్లాలో మునగసాగుకు అనువైన వ్యవసాయ భూమి ఉందన్నారు. ఈ ఎండాకాలంలో పొలాలను ఖాళీగా వదిలేయకుండా తక్కువ నీటి ఖర్చుతో మునగ సాగు చేయొచ్చుయని. మునగ సాగుతో ఇతర పంటల కంటే ఎక్కువ లాభాలు పొందవచ్చు అన్నారు. ఈ మునగ సాగుకు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం (ఎన్.ఆర్.ఈ.జి.ఎస్) ద్వారా చిన్న, సన్న, కారు రైతులకు గుంటలు తీయడం, మొక్కలు నాటడం, ఎరువులు వేయడం, మొక్కల పరిశీలన సంరక్షణ, కూలీల ఖర్చులు, మొత్తం ఈ పథకం ద్వారా ఉచితంగా పొందవచ్చు అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఒక ఎకరానికి కూలీల ఖాతాలకు రూ 76, 866 రూపాయలు, పంట మెటీరియల్ ఖర్చుల కింద రూ 34,500 రైతుల ఖాతాల్లో జమ అవుతాయన్నారు. ఎకరం మునగ సాగుకు కేవలం రైతులకు అయ్యే ఖర్చు రూ 17,874 రూపాయలు మాత్రమేనన్నారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 200 ఎకరాల్లో మునగసాగు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే ఈ మునగ సాగు పామాయిల్, పత్తి, కొబ్బరి, తోటల్లో కూడా అంతర్ పంటగా సాగు చేసుకోవచ్చన్నారు. ఇప్పటివరకు ఏ పంటలపై కూడా ప్రభుత్వం ఇవ్వని వెసులుబాటు మునగ సాగుపై ఇవ్వటం జరిగిందని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మునగ సాగు చేసి అధిక దిగుబడులు, లాభాలు పొంది ఆర్థికంగా రైతులు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, అగ్రికల్చర్ ఏడిఏ పి రవికుమార్, ఏవోలు జి వినయ్, జి అనూష, ఇరు మండలాల ఏపీఎంలు, ఏపీవోలు, ఉపాధి హామీసిబ్బంది, వ్యవసాయ విస్తరణ శాఖ అధికారులు, ఇరు మండలాల రైతులు పాల్గొన్నారు.



## మైలార్ దేవ్‌పల్లి డివిజన్‌లో అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం

**కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి**

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** మైలార్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారంలో చొరవ చూపడం జరుగుతుందని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ అధికారులతో కలిసి ఆయన ఆయా కాలనీలలో పర్యవేక్షించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులలో ఎక్కడ కూడా నాణ్యత లోపాలు లేకుండా, అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆడికె జనార్ధన్, జీహెచ్ ఎంసీ ఏఈ నరసింహమూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, హరీష్, తలారి చిన్న, పాండు యాదవ్, రఘు, సుజాత రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం మెనూ రేటు పెంచాలని ఎస్ఎఫ్ఐ ధర్నా






**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** ప్రభుత్వ పాఠశాలల పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ రేటు పెంచాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టరేట్ ముందు మంగళవారం ధర్నా జరిగింది. సబ్ కలెక్టర్ నారాయణ అమిత్‌కు వినతిపత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు, మెనూ రేటును పెంచాలనే తమ విజ్ఞప్తిని వినిపించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ, విద్యార్థుల మెస్ చార్జీల పెంపు కోసం తెలంగాణ వ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించిన ఎస్ఎఫ్ఐ కారణంగానే సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచడం జరిగిందని గుర్తుచేశారు. అదే విధంగా, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కూడా సరిపడిన విధంగా మధ్యాహ్న భోజనం మెనూ రేటు పెంచాలని కోరారు. ప్రస్తుతం, ప్రాథమిక విద్యార్థులకు రూ. 4.97, 6వ నుంచి 8వ తరగతి విద్యార్థులకు రూ. 7.45, 9వ మరియు 10వ తరగతి విద్యార్థులకు రూ. 9.95 తో భోజనం అందిస్తుండగా, ఇది వారి పోషకాహార అవసరాలకు సరిపోవడం లేదని వారు విమర్శించారు. ఖైదీలకు రూ. 87తో మూడు పూటల భోజనం అందిస్తున్న ప్రభుత్వం, విద్యార్థులకు కనీసం పది రూపాయలలోపు మధ్యాహ్న భోజనం అందించడం సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాసంస్థల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించి, పేద విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మెను రేటు పెంపు ఆమోదించని పక్షంలో, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదానాయక్, రమేష్, ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్, పట్టణ కార్యదర్శి న్యూమన్, దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ చెరువులో చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి








**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 12 :** మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలోని రాయరావు చెరువులో స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతులమీదుగా చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫిషరీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మత్స్యకారులకు లాభం చేకూరే విధంగా రాయరావు చెరువులో చేప పిల్లలను వదలడం జరిగిందని ఆమె తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నర్సాపూర్ నియోజకవర్గంలోని అన్ని చెరువులలో చేప పిల్లలను వదిలితే నేటి ప్రభుత్వం మాత్రం కొన్ని చెరువులకే పరిమితమై చేప పిల్లలను తక్కువగా ఇస్తుందని ఆమె అన్నారు. గతంలో రాయరావు చెరువులో రెండు లక్షల అరవై వేల చేప పిల్లలను వదిలితే నేడు 66 వేల చేప పిల్లలను మాత్రమే వదులుతున్నారని ఆమె అన్నారు. నేడు నియోజకవర్గంలోని 22 చెరువులలో 19. 10 లక్షల చేప పిల్లలను మాత్రమే వదులుతున్నారని ఆమె తెలిపారు. ఇప్పటికే సీజన్ దాటిపోయింది కనుక వర్షాలు పడి బాగా చెరువులు నిండాయని మరి ఈ చేప పిల్లలను వదలడం మూలంగా చేప పిల్లలు పెద్దగా పెరిగి మత్స్యకారులకు లాభం చేకూర్చే విధంగా గంగమ్మ తల్లి ఆశీస్సులు ఇవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. అయితే మత్స్యకార సంఘంలో ఇంకా సభ్యులు పెరగాలని జాయిన్ అయినా సభ్యులకు ప్రభుత్వం తరఫున గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని ఎమ్మెల్యే తెలిపారు.

**ఇద్దరు మహిళా నేతల మధ్య ఫ్లెక్సీ వివాదం**

ఇద్దరు మహిళా నేతలు సునీత లక్ష్మారెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి ల మధ్య ప్రోటోకాల్ వివాదం రాజుకుంది. స్థానిక రాయరావు చెరువులో చేప పిల్లల విడుదల కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఫోటో చిన్నగా వేయడంతో కార్యక్రమానికి రానంటూ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సుమారు గంటసేపు చెరువుకట్టపై నిరీక్షించి తర్వాత శాంతించారు. అయితే ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి రాగానే కార్యక్రమం ప్రారంభం కాకముందే గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సువాసిని రెడ్డి అక్కడి వెళ్లిపోయారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి విలేకరులతో మాట్లాడారు. చెరువులే జీవనాధారంగా బతుకుతున్న మత్స్యకారుల కుటుంబాల్లో సిరులు పండాలని, మత్స్యకారులకు ఆర్థిక తోడ్పాటు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని ఆమె చెప్పారు. కానీ స్థానిక ఎమ్మెల్యే సకాలంలో రాకపోవడం తో సుమారు గంటన్నర పాటు వేచి చూశామన్నారు. ఎమ్మెల్యే ఏడి ఇంటికి పిలిపించుకొని గ్రంథాలయ సంస్థ చైర్మన్ అక్కడ ఉంటే మేము రాము అనడం ఎంతవరకు సమంజసమని, ఇలాంటి విషయం ప్రోటోకాల్ ఉల్లంఘించడం కాదా అని ఆమె సూటిగా ప్రశ్నించారు. ఉదయాన్నే చెరువులో చేప పిల్లలు వదిలే కార్యక్రమం ఉన్న అక్కడకు ఎమ్మెల్యే మధ్యాహ్నం 12 అవుతున్న అక్కడకు రాకపోవడం చేప పిల్లలు ఎక్కడ చనిపోతాయని మత్స్యకారులు ఆందోళన చెందారన్నారు. ఈ విషయాన్ని గ్రహించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ అక్కడి నుంచి వెనుతిరిగే సమయంలో ఎమ్మెల్యే రావడం ఎంత వరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని లక్ష్యంతో 100 శాతం రాయితీ పై చేప పిల్లల పంపిణీ చేస్తుందని చెప్పారు. అలాగే మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లవేళల సహాయ సహకారాలు అందజేస్తుందని ఆమె తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మండలం అధ్యక్షులు మల్లేష్, నర్సాపూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, రాజు యాదవ్, శ్రీశైలం యాదవ్, మల్లేష్ యాదవ్, దుర్గేష్,సురేందర్, రవి బాబు, రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు: ఎస్పీ పవార్

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు. మంగళవారం మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లో పలు రైస్ మిల్లులను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మిల్లుల్లో వచ్చే ఇబ్బందులను రైతులతో చర్చించి తెలుసుకున్నారు.రైతులకు సహకారం అందించేందుకు, మిల్లర్లు వచ్చే ధాన్యాన్ని అదే రోజున కొనుగోలు చేయాలని పవార్ సూచించారు. రైతులు వేచిచూడకుండా వెంటనే ధాన్యం తీసుకోకపోతే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు మోసం జరిగితే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. సకాలంలో ధాన్యం కొనుగోలు చేసి రైతులకు సహాయపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు, రూరల్ సిఐ కె. వీరబాబు, ఎస్ఐలు కృష్ణయ్య, వెంకటేశ్వర్లు కూడా పాల్గొన్నారు.

# మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమే

## కేసులకు భయపడొద్దు.. వైసీపీ ఎమ్మెల్సీలకు వైఎస్ జగన్ దిశా నిర్దేశం



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి వచ్చేది వైసీపీనే అని మాజీ సీఎం వైఎస్ జగన్ ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు. కేసులకు భయపడొద్దని.. అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పార్టీ ఎమ్మెల్సీలతో తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో వైసీపీ ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. ప్రతిపక్ష హోదా కోరుతూ కోర్టులో పిటిషన్ వేశామని జగన్ తెలిపారు. కానీ దీనిపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమాధానం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. అసెంబ్లీలో ఉన్న ఏకైక ప్రతిపక్షం మనమే.. అయినా ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని అన్నారు. మనకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాల్సి వస్తుందని.. అధికార పక్షం అంగీకరించడం లేదని తెలిపారు. అసెంబ్లీలో అవకాశం ఇవ్వకుంటే.. మీడియా ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. వైఎస్ జగన్ అసెంబ్లీకి రాకపోతే అసెంబ్లీ సమావేశాలేమీ ఆగవని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఈ నెల 22 వరకు అసెంబ్లీ సమావేశాలు సీరియస్‌గా జరుగుతాయని ఆయన స్పష్టంచేశారు. ఎమ్మెల్యేలు విధిగా అసెంబ్లీకి హాజరవ్వాలని సూచించారు. బడ్జెట్‌పై రేపు అసెంబ్లీ కమిటీ హాలులో ఎమ్మెల్యేలు అందరికీ శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు. అలాగే విప్, చీఫ్ విప్‌లను కూడా రేపే ఖరారు చేస్తామని అన్నారు.

# ఎవరూ చేయని చెత్త రికార్డు కూటమి చేసింది

## ప్రజలను నిట్టనిలువునా మోసం చేసింది

### ఎమ్మెల్సీ, వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కల్యాణి



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఏరు దాటాక తెప్ప తగలేసినట్లుగా కూటమి బడ్జెట్ ఉందని ఎమ్మెల్సీ, వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కల్యాణి ఎద్దేవా చేశారు. ఏడు నెలల పాటు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అమలు చేసి దేశ చరిత్రలోనే ఎవరూ చేయని చెత్త రికార్డును కూటమి ప్రభుత్వం నెలకొల్పిందని విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద వరుదు కల మాట్లాడుతూ ఎన్నో పథకాలు ఇస్తామని ప్రగల్భాలు పలికిన కూటమి ప్రభుత్వం.. ఈ బడ్జెట్‌లో దేనికీ నిధులు కేటాయించలేదని విమర్శించారు. ప్రజలను ఈ ప్రభుత్వం నిట్టనిలువుగా మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఏటా రూ.20 వేలు ఇస్తామన్నారని.. కానీ కేవలం రూ.5వేల కోట్ల నిధులే కేటాయించారని అన్నారు. తల్లికి వందనం పథకం కోసం కేవలం రూ.5300 కోట్లు కేటాయించారని.. ఇవి ఏ మూలకు సరిపోతాయని ప్రశ్నించారు. సగం సగం నిధులు కేటాయించి ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చారని.. కానీ బడ్జెట్‌లో మాత్రం నిధులు కేటాయించలేదని వరుదు కల్యాణి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ఎప్పుడు ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు నెలకు 1500 ఇస్తామన్న మహాశక్తి పథకానికి కూడా నిధులు కేటాయించలేదని అన్నారు. 50 లక్షల మంది నిరుద్యోగులకు నెలకు 3 వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామన్నారని.. ఆ నిధులు ఎక్కడ అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలను కూటమి ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను మభ్యపెట్టి మోసం చేశారని.. ప్రజలను నిట్టనిలువుగా ముంచారని అన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వైసీపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

# సజ్జల భార్గవ్ రెడ్డిపై లుకౌట్ నోటీసులు ?

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** పలువురు కీలక వైఎస్సార్సీపీ నేతలకు ఏపీ పోలీసులు షాకిచ్చారు. ఆ పార్టీ సోషల్ మీడియా చీఫ్ సజ్జల భార్గవ్ రెడ్డి, అర్జున్ రెడ్డి, మరి కొంతమందిపై లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేశారు. గత శుక్రవారం హైదరాబాద్ లోని మణికొండ వద్ద భార్గవ్ రెడ్డి కదలికలను పోలీసులు ట్రేస్ చేశారు. గురువారం ఎల్వోసీ జారీ చేశారు. భార్గవ్ రెడ్డి పై ఇప్పటికే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఈ నెల 8న పులివెందులలో వర్రా రవీందర్ రెడ్డితో పాటు సజ్జల భార్గవరెడ్డి, అర్జున్ రెడ్డిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో భార్గవ్ పై పలు క్రిమినల్ కేసులు ఉన్న నేపథ్యంలో విదేశాలకు పారిపోయే అవకాశం ఉందనే అనుమానంతో పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. వర్రా రవీందర్ రెడ్డి వాంగ్మూలంతో వీరిద్దరి కోసం ప్రత్యేక ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి.

# శ్రీవారికి రూ. 4. 82 కోట్లు ఆదాయం


**తిరమల, (క్రైమ్ మిర్రర్):** తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కేవలం ఒక కంపార్టుమెంట్‌లో మాత్రమే స్వామిదర్శనానికి వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 6 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 73,917 మంది భక్తులు దర్శించుకోగా 25,161 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తుల సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 4. 82 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. టీటీడీ బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఎస్.సత్య నారాయణ ప్రమాణం రాష్ట్ర దేవాదాయ శాఖ సెక్రటరీ, కమిషనర్ ఎస్.సత్యనారాయణ టీటీడీ ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యుడిగా తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయంలోని బంగారు వాకిలి వద్ద టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీవారిని దర్శించుకున్న అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు.

# వైఎస్ జగన్ కేసులో కీలక పరిణామం

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** వైసీపీ అధ్యక్షుడు , మాజీ సీఎం వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసులో సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. అక్రమాస్తుల కేసులో జగన్ బెయిల్ రద్దు చేయాలని, కేసు విచారణను హైదరాబాద్ నుంచి మరో రాష్ట్రానికి మార్చాలని కోరుతూ మాజీ ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు సుప్రీంకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్ ధర్మాసనం విచారణ జరిపింది. విచారణ ప్రారంభం కాగానే పిటిషన్ ఏపీకి చెందిందని జగన్ తరుపు న్యాయవాది బెంచ్‌కు చెప్పారు. మారిన పరిస్థితుల్లో కౌంటర్ దాఖలుకు కొంత సమయం కావాలని సీబీఐ తరుపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోరారు. అయితే స్పందించిన జస్టిస్ సంజయ్‌కుమార్ 'నాట్ బీఫోర్ మీ' అనడంతో పిటిషన్లు మరో ధర్మాసనానికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా కేసును జస్టిస్ అభయ్ ఎస్ ఓకా నేతృత్వం వహించే ధర్మాసనం ముందుకు పంపాలని ఆదేశాలు జారీ చేస్తూ డిసెంబర్ 2న విచారణకు పంపాలని రిజిస్ట్రీకి ఆదేశించారు.

# దమ్ముంటే ఈ ప్రశ్నలకే సమాధానం చెప్పండి: కూటమిని నిలదీసిన వైసీపీ

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఏపీ సీఎం చంద్రబాబు మార్క్ వంచనకు నిలువెత్తు సాక్ష్యమే ఈ బడ్జెట్ అని వైసీపీ విమర్శించింది. ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారంటూ టీడీపీ పచ్చి అబద్ధాలు చెబుతోందని మండిపడింది. ఇది ప్రజలు మెచ్చే బడ్జెట్ కాదు.. ఇది వంచన బడ్జెట్ అని ఎద్దేవా చేసింది. సూపర్ సిక్స్ హామీలకు నిధులు కేటాయింపులు లేవని.. ఆద్యంతం అబద్ధాలు.. అవాస్తవాలు.. వక్రీకరణల సమాహారంగా ఈ బడ్జెట్ మిగిలిపోయిందని పేర్కొంది. ఎంతో గొప్ప బడ్జెట్ అని చెబుతున్న ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌ను కొన్ని ప్రశ్నలు అడుగుతున్నామని.. దమ్ముంటే వాటికి సమాధానాలు చెప్పాలని వైసీపీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా రాష్ట్ర వార్షిక బడ్జెట్ 2024-25పై పలు ప్రశ్నలను సంధించింది. 2024-25 వార్షిక బడ్జెట్ రూ.2,94,427 కోట్లు కాగా, గత ఏడాది సవరించిన అంచనాల మేరకు బడ్జెట్ రూ.2,53,500 కోట్లు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఒకేసారి రూ.41 వేల కోట్ల పెరుగుదల ఎలా సాధ్యం? అందులోనూ ఒక్క దీపం పథకంలో ఒక సిలిండర్ మినహా, సూపర్ సిక్స్ సహా సంక్షేమ పథకాలకు కేటాయింపులు చూపలేదు. అంటే సంక్షేమం లేకున్నా, రూ.41 వేల కోట్లు ఎక్కువ చూపిస్తున్నారు. ఇక అమరావతి పనుల కోసం చూపిన రూ.15 వేల కోట్లు.. గ్రాంటా? లేక అప్పా? అనేది ప్రశ్నార్థకమే. తొలి ఆరు నెలల్లో రాబడి రూ.41,500 కోట్లు అయితే, మిగిలిన ఆరు నెలల్లో రూ.78 వేల కోట్ల ఆదాయం ఎలా సాధ్యం? యువగళం కింద యువతకు ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతిగా ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ పథకానికి బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదు? తల్లికి వందనం పథకం కింద స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏటా రూ.15 వేలు ఇస్తామని చెప్పారు. బడ్జెట్‌లో స్పష్టమైన కేటాయింపులు ఎందుకు లేవు? వాస్తవానికి తల్లికి వందనంలో 83 లక్షల మంది పిల్లలకు రూ.12,450 కోట్లు కావాలి. అలాంటప్పుడు ఇప్పుడు కేటాయించిన మొత్తం ఎంత మందికి సరిపోతుంది? అన్నదాత సుఖీభవ పథకానికి బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయింపు కనిపిస్తోంది. వ్యవసాయ మంత్రి చెప్పిన ప్రకారం ఆ పథకానికి రూ.4,500 కోట్లు కేటాయించారు.



మిగతా రూ.3500 కోట్లు పీఎం కిసాన్ నుంచి వచ్చేది. నిజానికి ఈ పథకంలో అర్హులైన రైతులు 53.53 లక్షల మందికి ఇవ్వాలంటే రూ.10,706 కోట్లు కావాలి. మరి రూ.1000 కోట్లు ఎలా సరిపోతుంది? దీపం పథకానికి రూ.895 కోట్లు కేటాయించారు. ఈ మొత్తంతో కేవలం 95 లక్షల కుటుంబాలకే ఇవ్వడం వీలవుతుంది. రాష్ట్రంలో 1.42 కోట్ల రేషన్‌కార్డులు ఉన్నాయి. ఈ లెక్కన మిగతా వారందరికీ ఇవ్వరా? ఆడబిడ్డ నిధి ఇవ్వాలంటే రూ.37,300 కోట్లు కావాలి. ప్రతి మహిళకు నెలకు రూ.1500 చొప్పున 2,07,30,000 మందికి ఇవ్వాలి. దీని ఊసే లేదు. రాష్ట్ర బడ్జెట్‌లో మహిళలకు ఉచిత బస్సు ప్రస్తావనే ఎందుకు లేదు. 2014 ఎన్నికల్లో కూడా వ్యవసాయ రుణాల మాఫీ, సున్నా వడ్డీ రుణాలు, ధరల స్థిరీకరణ నిధి, డ్వాక్రా రుణాల మాఫీ, కాపులు, చేనేతలకు సాయం, నిరుద్యోగ భృతి.. ఇలా అన్ని హామీలు నెరవేర్చకుండా ఎందుకు మోసం చేశారు.



# ఎపికి పెట్టుబడుల వెల్లువ

(మొదటి పేజీ తరువాయి)

తాజాగా రిలయన్స్ మరో భారీ పెట్టుబడితో ముందుకు వచ్చింది. రూ.65 వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు రిలయన్స్ ఎనర్జీ ముందుకు వచ్చింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ, రిలయన్స్ ఇండస్ట్రీస్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా రాష్ట్రంలో 500 ఆధునిక బయోగ్యాస్ ప్లాంట్‌లను రిలయన్స్ ఏర్పాటు చేయనుంది. రిలయన్స్ పెట్టుబడులతో రాష్ట్రంలో 2.5 లక్షల మందికి ఉపాధి కలిగే అవకాశం ఉంది. గత నెలలో రిలయన్స్ ఛైర్మన్ ముకేష్ అంబానీ, రిలయన్స్ క్లీన్ ఎనర్జీకి నేతృత్వం వహిస్తోన్న అనంత్ అంబానీని లోకేష్ ముంబయిలో కలిశారు. గ్రీన్ ఎనర్జీ, క్లీన్ ఎనర్జీ రంగాలకు ఏపీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను మంత్రి వారికి వివరించారు. ఏపీలో పెట్టుబడులకు పూర్తిస్థాయి రోడ్ మ్యాప్‌తో మంగళవారం సీఎం చంద్రబాబు సమక్షంలో అవగాహన ఒప్పందం కుదిరింది. రిలయన్స్ సంస్థతో ఒప్పందం కుదరడంపై సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధిలో ఇవాళ చాలా ముఖ్యమైన రోజు అని పేర్కొన్నారు. ప్రాజెక్టు మూడేళ్లలో పూర్తి కావాలని.. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్ని రకాలుగా సహకారం అందిస్తామన్నారు. ఒక్కో బయోగ్యాస్ ప్లాంట్‌ను రూ.131 కోట్లతో నిర్మిస్తారని చెప్పారు. 500 బయోగ్యాస్ ప్లాంట్లకు గాను రూ.65వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయని సీఎం చెప్పారు. ఈ భేటీలో సీఎం చంద్రబాబు, రిలయన్స్ కంపెనీ ప్రతినిధులు సుధీర్ఘంగా చర్చించారు.




# చంద్రబాబు ఎన్ని కేసులు పెట్టినా భయపడం

## మాజీ మంత్రి అంబటి రాంబాబు

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** సోషల్‌మీడియా కార్యకర్తలకు వైసీపీ అండగా ఉంటుందని మాజీ మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. ఆనాడు ఎమ్మెల్యేలను లాగేసుకుని వైఎస్ జగన్‌ను ఒంటరి చేయాలనే ప్రయత్నం చేసి చంద్రబాబు భంగపడ్డారని అన్నారు. ఇప్పుడు మళ్లీ వైసీపీ సోషల్‌మీడియాను బయపెట్టాలని కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబుకు మళ్లీ భంగపాటు తప్పదని చెప్పారు. చంద్రబాబు ఎన్ని కేసులు పెట్టినా సరే వైసీపీ కార్యకర్తలు భయపడరని స్పష్టం చేశారు. గుంటూరు జైలులో ఉన్న వైసీపీ సోషల్‌మీడియా యాక్టివిస్టులు మేక వెంకట్రామిరెడ్డి, కళ్లం హరికృష్ణ రెడ్డి, పానుగంటి చైతన్యను పేర్ని నాని, ఎమ్మెల్యే లేళ్ల అప్పిరెడ్డితో కలిసి అంబటి రాంబాబు పరామర్శించారు. అనంతరం అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ.. వర్రా సుధారాణి దంపతులను పోలీసులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. మహిళ అని కూడా చూడకుండా పోలీసులు టార్చర్ చేస్తున్నారని మండిపడ్డారు. వర్రా రవీందర్ రెడ్డిని అర్ధరాత్రి ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు.

# ఉత్తరప్రదేశ్‌లోని ఇటావాలో దారుణం

## భార్య, ఇద్దరు, కుమార్తెలు, ఒక కుమారుడికి విషం ఇచ్చిన వ్యక్తి



**లక్నో, (క్రైమ్ మిర్రర్):** ఉత్తరప్రదేశ్‌లోని ఇటావాలో దారుణం జరిగింది. ఓ జ్వలరీ వ్యాపారి.. నలుగురు కుటుంబ సభ్యులకు విషం ఇచ్చి చంపాడు. ముకేశ్ వర్మ అనే వ్యక్తి తన భార్యకు, ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడికి విషం ఆహారం ఇచ్చాడు. నలుగుర్ని చంపిన తర్వాత రైలు కింద పడి ఆత్మహత్య చేసుకోబోయాడు. అయితే అతన్ని ఆర్పీఎఫ్ సిబ్బంది రక్షించింది. ఈ విషాద ఘటన వివరాల్లోకి వెళ్తే.. భార్య, కూతుళ్లను చంపిన జ్యుల్లర్ ముకేశ్ కుమార్ .. వాళ్ల ఫోటోలను తన వాట్సాప్ స్టేటస్‌లో అప్‌లోడ్ చేశాడు. ఆ స్టేటస్‌ను ఇతర కుటుంబసభ్యులు వీక్షించారు. ఆ తర్వాత ఇంట్లోని రూముల్లో వాళ్ల మృతదేహాలను గుర్తించారు. భార్య రేఖ, కుమార్తెలు భవ్య (22), కావ్య (17), అభిషేత్ (12) శవాలు.. నాలుగు అంతస్థుల భవనంలోని ఓ రూమ్‌లో లభించాయి. ఆ బిల్డింగ్‌లోనే తన సోదరులతో కలిసి జ్వలర్ ముకేశ్ కుటుంబం నివసిస్తోంది. కుటుంబసభ్యులతో తగాదా రావడం వల్లే ముకేశ్ వర్మ తన భార్య, పిల్లలను హతమార్చినట్లు తెలుస్తోంది. కుటుంబాన్ని చంపిన తర్వాత రైల్వే స్టేషన్ వద్ద మరుదార్ ఎక్స్‌ప్రెస్ కింద పడి ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేశాడతను. ముకేశ్‌కు స్వల్ప గాయాలైనట్లు పోలీసులు చెప్పారు. కుటుంబసభ్యుల మృతదేహాలను పోస్టుమార్టమ్‌కు పంపినట్లు తెలిపారు. సోమవారం రాత్రి పది గంటల సమయంలో విషపూరిత పదార్థాన్ని భార్యా, పిల్లలకు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఫోరెన్సిక్ బృందాలతో కలిసి ఎస్పీ అభయనాథ్ త్రిపాఠి దర్యాప్తు నిర్వహించారు. ఢిల్లీలో ముకేశ్ గోల్డ్ ట్రేడింగ్ చేస్తుంటాడు. దీంతో అతను ప్రతి వారానికి ఒకసారి ఢిల్లీ వెళ్లి వస్తుంటాడు. అతని పెద్ద కూతురు భవ్య కూడా ఢిల్లీలో చదువుతోంది. ఆమె దివాళీ కోసం ఇంటికి వచ్చింది. కావ్య మాత్రం 12వ గ్రేడ్ చదువుతోంది. పెద్ద కూతురు భవ్య మొదటి భార్యకు జన్మించింది. ఆమె పెళ్లి అయిన రెండేళ్లకు మరణించింది. ఆ తర్వాత రెండవ భార్యతో ఇద్దరు పిల్లలను కన్నాడతను.

# ఏరీస్ కంపెనీ ఆధ్వర్యంలో మిరప పంట రైతు అవగాహన సదస్సు







## 250 మందికి పైగా తరలివచ్చిన రైతన్నలు

## మిరప సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి

## ఉమ్మడి నల్గొండ జిల్లా ఏరీస్ అధికారి బండ్లమూడి నాగేశ్వరరావు

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నూతనకల్:** మిరప పంట పండించే రైతు మహాశయులందరూ మిరప సాగులో యాజమాన్య పద్ధతులు కచ్చితంగా పాటించాలని ఉమ్మడి నల్గొండ జిల్లా ఏరీస్ అగ్రో లిమిటెడ్ అధికారి బండ్లమూడి నాగేశ్వరరావు అన్నారు.. మంగళవారం సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల కేంద్రంలోని గుండ్లసింగారం ఐఎల్ఆర్ గార్డెన్స్ లో మిరప పంట రైతు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.. ఈ సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా ఏరీస్ అగ్రో లిమిటెడ్ అధికారి బండ్లమూడి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. మిరప సాగు చేసే రైతులందరూ కచ్చితంగా యజమాన్య పద్ధతులను పాటించి ఎక్కువ దిగుమతులను పొందాలని సూచించారు.. ముఖ్యంగా మిరప సాగులో రైతులు ఎదుర్కొంటున్న కొమ్మకుళ్ళు, పండు పూత, గండుపూత, ఏరుకుళ్ళు వంటి అనేక రకాల తెగుళ్లను మరియు మిరప పంటలో వచ్చు ఆకు నల్లి పూత నల్లి, కాయ మచ్చ లు వచ్చినప్పుడు ముఖ్యంగా మిరప పంట రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి అనుకూలంగా సూచనలను తెలియపరచడం జరిగింది. ఏ సమయంలో ఎలాంటి ఎరువులను మిర్చి పంటపై పిచికారి చేయాలో వాటి వివరాలను యొక్క రైతు సదస్సు కార్యక్రమంలో రైతులకు అర్థమయ్యే రీతిలో అనుభవిజ్ఞులైన ఎరిస్ లిమిటెడ్ అగ్రో లిమిటెడ్ ప్రతినిధులచే కలిసి మిరప సాగు రైతుల సందేహాలను మరియు వారు తీసుకోవలసినటువంటి ముఖ్యమైన జాగ్రత్తలను రైతులకు తెలియపరచడం జరిగింది. ఈ మిర్చి పంట రైతు అవగాహన సదస్సుకు మద్దిరాల మండలం, ఆత్మకూరు (స్) మండలం, తుంగతుర్తి మండలం మరియు మోతే మండలాల పలు గ్రామాల నుండి 250 మందికి పైగా మిరప సాగు చేసే రైతన్నలు తరలి రావడంతో ఈ కార్యక్రమాన్ని ఎంతో విజయవంతంగా పూర్తి చేసుకున్నామని రైతు సోదరులందరికీ ఈ సందర్భంగా ఏరీస్ అగ్రో లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు అందరూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఏరీస్ అగ్రో లిమిటెడ్ కంపెనీ నల్గొండ జిల్లా సైంటిస్ట్(ఎక్స్టెన్షన్ ఆఫీసర్) వి.నవీన్ రెడ్డి, సూర్యాపేట జిల్లా అధికారి మోదిని నాగేశ్వరరావు, సూర్యాపేట జిల్లా జూనియర్ ఆఫీసర్ మహేష్ గౌడ్, జూనియర్ మేనేజర్ చందా ఉపేందర్, శ్రవణ్ రెడ్డి, పుట్టా రమేష్, జి. లింగమల్లు, చౌడయ్య, జి. శ్రీనివాస్ విరాట్, సూర్యాపేట మార్కెటింగ్ జెట్స్ అంజి, యాకన్న, గణేష్, నరేష్, మొదలుకున్నవారు ఏరీస్ సిబ్బంది పాల్గొన్నారు...

# గ్రూప్-3 పరీక్షలకు మిర్యాలగూడలో 28 కేంద్రాలు ఏర్పాటు

### తహసీల్దార్ హరిబాబు



**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** ఈ నెల 17, 18 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్-3 పరీక్షల కోసం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో మొత్తం 28 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ తహసిల్దార్ హరిబాబు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈనెల 17న ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షలు జరుగుతాయని, 18న మరో పరీక్ష ఉంటుందని వెల్లడించారు.పరీక్షా కేంద్రాలు: మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీ విజేత డిగ్రీ కళాశాల, చర్చి బజార్ కెఎల్ఎన్ జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల మెయిన్ బజార్, శస్త్ర హైస్కూల్ జ్యోతి హాస్పిటల్ ఎదురుగా, ఎస్ఆర్డిజి హైస్కూల్, నారాయణ జూనియర్ కళాశాల, నారాయణ హైస్కూల్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, శ్రీ చైతన్య టెక్నో స్కూల్, శ్రేష్ట హైస్కూల్, ఆర్యన్ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్, చైతన్య హైస్కూల్ హౌసింగ్ బోర్డ్, కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, శ్రీ ప్రకాష్ రెసిడెన్షియల్ స్కూల్ అవంతిపురం, తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల, వాగ్దేవి జూనియర్ కళాశాల, సినాప్సి జూనియర్ కళాశాల, సాకేత జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య స్కూల్, రియాన్ బీఈడీ కళాశాల, గురుకుల బాలికల రెసిడెన్షియల్ స్కూల్, తెలంగాణ మోడల్ స్కూల్ తుంగపహాడ్, శ్రీ గౌతమి జూనియర్ కాలేజ్, ఎస్పిఆర్ స్కూల్, శివాని హై స్కూల్, అభ్యాస్ టెక్నో హై స్కూల్, శ్రీ చైతన్య హై స్కూల్, మీనా ఇంజనీరింగ్ మహిళా కళాశాలలో ఈ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు.అభ్యర్థులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు తహసీల్దార్ హరిబాబు తెలిపారు.

# వికారాబాద్ ఘటనలో దాడికి పాల్పడిన వారిపై...కఠిన చర్యలు తీసుకుంటాం

### ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్ల జే.ఏ.సి ఆధ్వర్యంలో రాష్ట్ర డి.జీ.పీని కలిసిన ట్రెసా ప్రతినిధులకు డీజీపీ జితేందర్ హామీ

### దాడిని ఖండిస్తూ..ట్రెసా పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు

### వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా విధులు బహిష్కరించిన రెవెన్యూ ఉద్యోగులు

### రెవెన్యూ ఉద్యోగులేవ్వరూ ఆందోళన చెందోద్దని,ట్రెసా అండగా ఉంటుందని ట్రెసా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్ ల భరోసా

### ట్రెసా నిరసనకు మద్దతు తెలిపిన డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.చంద్రమోహన్





చేవెళ్ళ (క్రైమ్ మిర్రర్):వికారాబాద్ జిల్లా ఘటనలో దాడికి పాల్పడిన వారిని గుర్తించామని,ఈ ఘటనలో ప్రత్యక్షంగా,పరోక్షంగా పాల్గొన్న ముష్కరులను అదుపులోకి తీసుకుని చట్టం ప్రకారం విచారిస్తూ చర్యలకు ఉపక్రమించామని జే.ఏ.సీ ప్రతినిధులకు రాష్ట్ర డి.జీ.పీ జితేందర్ హామీ నిచ్చారన్నారు.వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,అదనపు కలెక్టర్ లింగ్యా,ఇతర రెవెన్యూ అధికారులపై జరిగిన దాడిని నిరసిస్తూ మంగళవారం ట్రెసా ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టారు.దోషులను కఠినంగా శిక్షించాలని,ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ ఉద్యోగులందరూ ముక్తకంఠంతో శపదం చేసి..అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ముందు నిరసన ప్రదర్శనలు నిర్వహించి..నల్ల బ్యాడ్జిలతో విధులు నిర్వహించారు.దాడిని ఖండిస్తూ ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిరసన చేపట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..అధికారులపై దాడి జరిగిన రోజు చరిత్రలో బ్లాక్ డే గా మిగులుతోందని అభివర్ణించారు.తదనంతరం ట్రెసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ...ఇది ఉద్యోగులపైన మాత్రమే దాడి కాకుండా వ్యవస్థపై జరిగిన దాడిగా పరిగనించాలని సూచించారు.ఇట్లాంటి ఘటనలు తిరిగి చోటుచేసుకోకుండా ఉద్యోగుల రక్షణకై కఠిన చర్యలు రూపొందించాలన్నారు.ఒకవేళ రెవెన్యూ ఉద్యోగులకు న్యాయం జరుగుకపోతే 206సంఘాలతో,పది లక్షల ఉద్యోగులతో కూడిన జేఏసీ కూడా రెవెన్యూ ఉద్యోగులకు సంఘీభావంగా ఉద్యమించడానికి వెనకాడబోమని ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్ల జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు తెలిపారు.ఈ మేరకు ట్రెసా రాష్ట్ర నాయకులు వికారబాద్ జిల్లా కార్యవర్గంతో కలిసి వికారాబాద్ అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ నిరసన కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం,తదితరులున్నారు.


GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.